**నీలగిరి ఎక్స్‌ప్రెస్**

తెలుగు దినపత్రిక

RNI - TELTEL/2023/87644

సంపుటి : 03 | సంచిక : 88 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శనివారం 26 సెప్టెంబర్ 2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


## నీలగిరి నిత్యపద్యం

ఆటవలది

కష్టనష్టములును కడలి అలలవోలె
కదలి వచ్చు నంట బ్రదుకునందు
చింత పడక వాని సంతసంబుగ నీవు
స్వీకరించ గాను శ్రేయమనర

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి


## విలేకరులు కావలెను

నీలగిరి ఎక్స్‌ప్రెస్ దినపత్రిక మరియు చైతన్యగళం ఛానెల్ లో పనిచేయుటకు మండల విలేఖర్లు, నియోజకవర్గ,జిల్లా ఇంచార్జీలు, క్రైమ్ రిపోర్టర్లు కావలెను.

**పూర్తి వివరాలకు**

తెలంగాణ - 9705770909,
ఆంధ్రప్రదేశ్ -9491163914
లను సంప్రదించగలరు.




# గంగమ్మ ఒడికీ చేరిన ఖైరతాబాద్ గణనాథుడు

- ప్రశాంతంగా ముగిసిన నిమజ్జనం
- వైభవంగా ఖైరతాబాద్ గణేశుని నిమజ్జనం
- భక్తుల జయజయధ్వానాల మధ్య శోభాయాత్ర
- క్రేన్ సాంకేతిక లోపంతో స్వల్ప ఆలస్యం
- ట్యాంక్‌బండ్‌కు చేరుకున్న బడా గణేశ్
- భక్తులతో కిక్కిరిసిన హైదరాబాద్
- పుష్పవర్షాల మధ్య గణనాథుడి వీడ్కోలు
- మేళతాళాలతో కన్నులపండువగా శోభాయాత్ర
- గంగమ్మ ఒడికి చేరిన ఖైరతాబాద్ గణేశుడు
- భారీ భద్రతా వలయంలో నగరం
- సీసీ కెమెరాలు, డ్రోన్లతో పటిష్ఠ నిఘా
- హుస్సేన్‌సాగర్‌లో ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం పూర్తి
- 69 అడుగుల పంచముఖ గణపతిగా దర్శనమిచ్చిన విగ్రహం
- క్రేన్ నంబర్ 4 వద్ద మధ్యాహ్నం 2.15 గంటలకు నిమజ్జనం
- పటిష్ఠ బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిసిన వేడుక

అశేష భక్త వాహిని జయజయధ్వానాల మధ్య ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా ముగిసింది. 11 రోజుల పాటు భక్తులతో ధూపదీప నైవేద్యాలందుకున్న ఆ గణనాథుడు గంగమ్మ ఒడిని చేరుకున్నాడు. ఈ క్రతువును చూసేందుకు ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో హైదరాబాద్? నగరం జనసంద్రంగా మారింది. తొలుత బాహుబలి క్రేన్‌లో సాంకేతిక లోపంతో బడా గణేశ్? టస్కర్‌పైకి ఆలస్యంగా చేరాడు. ఉదయం 6 గంటలకు ప్రారంభం కావాల్సిన శోభాయాత్ర, క్రేన్?లో సమస్య కారణంగా 3 గంటల ఆలస్యంగా 9 గంటలకు ప్రారంభమైంది. 'జై బోలో గణేశ్? మహారాజ్ ?కీ జై' అంటూ భక్తుల జయజయధ్వానాలు మార్మోగాయి. అశేష భక్తజనావళి నినాదాల మధ్య ఆ గణనాథుడు గంగమ్మ ఒడిని చేరాడు.

## రెండు పరివార్ల మధ్యే సిద్ధాంత పోరాటం

సంఘ్ పరివార్‌పై రేవంత్ తీవ్ర విమర్శలు
గాంధీ పరివార్ త్యాగాలను గుర్తుచేసిన సీఎం
కేరళ నుంచి దేశానికి కీలక సందేశం అంటూ వ్యాఖ్యలు
దేశం కోసం ప్రాణాలర్పించిన చరిత్ర గాంధీ పరివార్‌ది
గాంధీ పరివార్ కోసం నా ప్రాణం ఇవ్వడానికైనా సిద్ధం

దేశంలో ప్రస్తుతం 'సంఘ్ పరివార్', 'గాంధీ పరివార్' అనే రెండు సిద్ధాంతాల (పరివార్‌ల) నడుమ తీవ్రమైన పోరాటం జరుగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేరళలోని నిలంబూర్‌లో నిర్వహించిన 'ఆర్యదాన్ ముహమ్మద్ -- 2026' బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ పురస్కార ప్రదానోత్సవంలో పాల్గొన్న ఆయన, ఈ సందర్భంగా సంఘ్ పరివార్ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.





# కరవు సీమ నుంచి కలల సాకారం వైపు

- రాయలసీమను గ్లోబల్ ఫ్రూట్ బౌల్‌గా మారుస్తాం!
- అక్టోబర్ 2న ఉద్యాన హబ్‌కు శ్రీకారం
- మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన
- 10 జిల్లాల్లో 201 ఉద్యాన క్లస్టర్లు
- రూ.లక్ష కోట్లతో భారీ అభివృద్ధి ప్రణాళిక
- ప్రభుత్వ పెట్టుబడి రూ.40 వేల కోట్లు
- ప్రైవేట్ రంగం నుంచి రూ.60 వేల కోట్ల పెట్టుబడులు
- రైతులే ఉద్యాన హబ్‌కు చాంపియన్లు
- ఎఫ్‌పీఓలను మరింత బలోపేతం చేయాలి
- ఉద్యాన పంటలకు ప్రపంచ మార్కెట్లే లక్ష్యం
- ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్‌కు అనుసంధానం
- కొత్త రకాల పంటల సాగుపై రైతులకు అవగాహన
- ఎగుమతుల దిశగా రాయలసీమ ఉద్యాన ఉత్పత్తులు

రాయలసీమలోని ఉద్యాన పంటల హబ్‌ను గ్లోబల్ ఫ్రూట్ బౌల్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అక్టోబరు 2వ తేదీన అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన చేసి ఉద్యాన హబ్‌కు శ్రీకారం చుట్టనున్నట్లు సీఎం వెల్లడించారు. గతంలో కరువు, వర్షాభావంతో వెనుకబడిన రాయలసీమను ప్రపంచ స్థాయి ఉద్యాన పంటల కేంద్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

## భజన క్లబ్బింగ్‌లో మోడీ

భక్తి గీతాలకు ఆధునిక సంగీతం జోడింపు
యువతతో కలిసి భజనలను ఆస్వాదించిన ప్రధాని
చప్పట్లు కొడుతూ ఉత్సాహపరిచిన మోదీ
కంజర వాయించిన ప్రధాని మోదీ
యువతతో భక్తి సంగీతంలో మమేకం
దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పార్క్‌లో ప్రత్యేక కార్యక్రమం
యువతతో కలిసి భక్తి పాటలకు కంజర వాయించిన ప్రధాని
సోషల్ మీడియాలో వీడియో వైరల్



# స్టాలిన్ సర్.. నోరు విప్పండి

వీరమణి కేసుపై సీఎం విజయ్ కీలక వ్యాఖ్యలు
తమిళనాడులో రాజకీయ వివాదంగా వీరమణి కేసు..
వీరమణి కేసుపై స్టాలిన్ నోరు విప్పాలన్న సీఎం విజయ్..
డీఎంకే ప్రభుత్వం ఈ కేసును ముందుకు సాగించలేదని విమర్శ..
ఈ కేసును టీవీకే రాజకీయం కోసం వాడుతోందని స్టాలిన్ ప్రతివిమర్శ..



# ప్రజల సందేహాలను ఈసీ నివృత్తి చేయాలి

ఈసీలో విభేదాలపై జగన్ ఆందోళన
ఎన్నికల సంఘంపై ప్రజలకు విశ్వాసం ఉండాలి
కమిషనర్ల మధ్య భేదాభిప్రాయాలపై ప్రశ్నలు
ఓటర్ల జాబితాపై స్పష్టత అవసరం
అభ్యంతరాలు.. చర్యలపై వివరాలు వెల్లడించాలి
ఓటర్ల జాబితా ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి
ఓటు హక్కును పరిరక్షించడం కీలకం
ఎన్నికల ప్రక్రియపై నమ్మకం పెంచాలి
పారదర్శకతపై ప్రజలకు విశ్వాసం కల్పించాలి
ఎన్నికల చట్టాన్ని పునఃసమీక్షించాలన్న జగన్
ఈసీపై అనుమానాలకు తావివ్వొద్దని సూచన
కమిషనర్ల నియామకంలో పారదర్శకత అవసరం
నియామక వ్యవస్థపై చట్ట సవరణకు సూచన
ముగ్గురు సభ్యుల కమిటీని పునరుద్ధరించాలి
ఆరోపణలు కాకుండా వాస్తవాలు వెల్లడించాలి

**ప్రజల విశ్వాసాన్ని పెంచే వ్యవస్థ అవసరం**

కేంద్ర ఎన్నికల సంఘంలో విభేదాలపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. కమిషనర్ల మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తటంపై ఎక్స్‌లో వైఎస్ జగన్ పోస్టు చేశారు. "ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగ సంస్థలపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉండాలి.. అప్పుడే ప్రజాస్వామ్యం బలంగా నిలబడుతుంది. ఎన్నికల సంఘంలోనే ఇద్దరు ఎన్నికల కమిషనర్ల మధ్య అభిప్రాయ భేదాలు అనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి" అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. "ముఖ్యంగా ఓటర్ల జాబితాల నిర్వహణ సహా అనేక అంశాల్లో బేధాభిప్రాయాలు వచ్చినట్టు జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. ఇవి ప్రజల్లో అనేక ప్రశ్నలకు దారితీశాయి. ఆ మీడియా కథనాల ప్రకారం గత పది నెలల్లోనే 14 సందర్భాల్లో అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. అయితే ఎన్నికల సంఘం మాత్రం ఇవన్నీ సహజమే అంటోంది. బేధాభిప్రాయాలు ఉన్నా తుది నిర్ణయాలు ఏకగ్రీవంగానే తీసుకున్నామని చెప్తోంది.



శనివారం
26 సెప్టెంబర్
2026

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక



## గంగమ్మ ఒడికి చేరిన ఖైరతాబాద్ గణనాథుడు

**ఘనంగా ఖైరతాబాద్ గణేశుని శోభాయాత్ర :** బడా గణేశ్? శోభాయాత్ర ఆద్యంతం కన్నుల పండువగా సాగింది. భక్తుల కోలాహలం మధ్య సంప్రదాయ మేళతాళాలతో ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర ట్యాంక్?బండ్ క్రేన్? 4 వద్దకు చేరుకుంది. భక్తులు గణనాథుడిపైకి పుష్పాలు చల్లుతూ, డోలు వాయిస్తూ శోభాయాత్రలో పాల్గొన్నారు. ఆ గణనాథుని కడసారి చూసేందుకు జనం తండోపతండాలుగా తరలివచ్చారు. దారి పొడవునా జై బోలో గణేశ్ మహరాజ్ కీ అంటూ నీరాజనాలు పలికారు. సెన్సేషన్ థియేటర్, టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి ఫ్లైఓవర్ పక్క నుంచి సచివాలయం మీదుగా సాగర తీరానికి గణేశుడు చేరుకున్నాడు. నిమజ్జనాల సందర్భంగా హైదరాబాద్?లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

**భారీ భద్రతా వలయంలో హైదరాబాద్ :** గణేశ్ నిమజ్జనాల సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు చర్యలు చేపట్టారు. నగరాన్ని భారీ భద్రతా వలయంలోకి తీసుకొచ్చారు. 20 వేల మందికి పైగా సిబ్బందితో పాటు కేంద్ర బలగాలను రంగంలోకి దించారు. ఇక మహా నిమజ్జన శోభాయాత్రను క్షణక్షణం పర్యవేక్షించేందుకు హైదరాబాద్ సిటీ పోలీస్ అత్యాధునిక సాంకేతికతను వినియోగించింది. 10 వేల సీసీ కెమెరాలు, 24 డ్రోన్లు, హైరైజ్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసింది.

## రెండు పరివార్ల మధ్యే సిద్ధాంత పోరాటం

మతం, భాష, సంస్కృతి, కులం పేరిట సంఘ్ పరివార్ దేశాన్ని అన్ని విధాలుగా విడగొడుతోందని ధ్వజమెత్తారు. సంఘ్ పరివార్ ధోరణి ఈ దేశానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత పెద్ద ప్రమాదకారిగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.

**దేశం కోసం ప్రాణాలర్పించిన చరిత్ర గాంధీ పరివార్‌ది :** సంఘ్ పరివార్ విభజన రాజకీయాలు చేస్తుంటే, మరోవైపు గాంధీ పరివార్ దేశ సమగ్రత కోసం సమస్తాన్ని త్యాగం చేసిందని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. దేశ రక్షణ , సమైక్యత కోసం మహాత్మా గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు తమ ప్రాణాలను సైతం బలిదానం చేశారని గుర్తుచేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు కేంద్ర మంత్రి, ప్రధాన మంత్రి, రాష్ట్రపతి వంటి అత్యున్నత పదవులను త్యాగం చేసి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్నారని ప్రశంసించారు. దేశాన్ని ముక్కలు చేస్తున్న సంఘ్ పరివార్‌ను చిత్తుగా ఓడించాలంటే భారతదేశమంతా గాంధీ పరివార్‌కు కొండంత అండగా నిలవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

**గాంధీ పరివార్ కోసం నా ప్రాణం ఇవ్వడానికైనా సిద్ధం :** దేశాన్ని సంఘ్ పరివార్ బారి నుంచి రక్షించుకోవడానికి, గాంధీ పరివార్ ఆశయాల కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి తాను సర్వదా సిద్ధంగా ఉన్నానని సీఎం రేవంత్ రెడ్డి ఉద్వేగభరితంగా ప్రకటన చేశారు. ఈ సిద్ధాంత యుద్ధంలో సంఘ్ పరివార్‌ను ఓడించి ముందంజలో నిలవడంలో కేరళ ఇప్పటికే దేశానికి ఒక స్పష్టమైన సంకేతాన్ని, మార్గదర్శకత్వాన్ని ఇచ్చిందని కొనియాడారు. లౌకిక విలువలు, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా సాగే ఈ పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

## ఇరాన్‌కు సాయపడడం భావ్యం కాదు

**జిన్‌పింగ్‌కు ట్రంప్ హితవు**

**ఇరాన్‌కు సాయపడడం భావ్యం కాదు**

**జిన్‌పింగ్‌కు ట్రంప్ హితవు**

**అమెరికా టూర్‌లో కీలక పరిణామాలు**

అమెరికాలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పర్యటన కొనసాగుతోంది. ట్రంప్ దంపతులు దగ్గరుండి మరీ మర్యాదలు చేస్తున్నారు. మునుపెన్నడూ లేనంతగా జిన్‌పింగ్‌కు గౌరవం ఇస్తున్నారు. వైట్‌హౌస్‌లో జిన్‌పింగ్‌కు ప్రత్యేక విందు ఇచ్చారు. అంతేకాకుండా పలు పరిసరాలు కూడా చూపించారు. ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య జరిగిన భేటీలో ఇరాన్ అంశం కీలకంగా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇరాన్‌కు చైనా నుంచి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి సాయం అందినా అది తమకు "పూర్తిగా ఆమోదయోగ్యం కాదు" అని ట్రంప్ స్పష్టం చేసినట్లు అమెరికా రాయబారి డేవిడ్ పెర్డ్యూ తెలిపారు. వైట్‌హౌస్‌లో ట్రంప్-జిన్‌పింగ్ సమావేశంలో ఈ అంశాన్ని మరోసారి స్పష్టంగా చెప్పినట్లు ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. చైనాకు కొన్ని వారాల క్రితమే అమెరికా ఈ విషయాన్ని స్పష్టం చేసిందని పెర్డ్యూ చెప్పారు. ఇరాన్‌కు చైనా నేరుగా లేదా పరోక్షంగా సహాయం చేయడం, అది ఇంటెలిజెన్స్ సమాచారం కావచ్చు, విడిభాగాలు కావచ్చు లేదా సైనిక పరికరాలు కావచ్చు.. ఏ రూపంలో ఉన్నా అమెరికాకు ఆమోదయోగ్యం కాదని ట్రంప్ మరోసారి జిన్‌పింగ్‌కు చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. చైనా నుంచి ఇరాన్‌కు పరోక్ష సహాయం అందుతున్నదనే విషయంలో అమెరికా ఆందోళన కొనసాగుతోందని పెర్డ్యూ తెలిపారు. అయితే హోర్ముజ్ జలసంధిని మూసి ఉంచడంలో చైనా నేరుగా ఇరాన్‌కు సహాయం చేసిందని నిర్ధారించే ప్రత్యక్ష ఆధారాలు తమ దగ్గర లేవని కూడా పేర్కొన్నారు. ట్రంప్, జిన్‌పింగ్ ఇద్దరూ ఇరాన్ అణ్వాయుధాన్ని కలిగి ఉండకూడదనే అంశంపై ఏకాభిప్రాయానికి వచ్చినట్లు పెర్డ్యూ చెప్పారు. అలాగే హోర్ముజ్ జలసంధిని తెరవడం, అక్కడ ఎలాంటి టోల్ వసూలు చేయడానికి ఎవరికీ అవకాశం ఉండకూడదనే అంశాలపై కూడా చర్చ జరిగినట్లు తెలిపారు. ఇరాన్‌తో అమెరికా చర్చలు కొనసాగుతాయని.. ఈ విషయంలో ప్రైవేట్‌గా సంప్రదింపులు జరుగుతున్నాయని పెర్డ్యూ చెప్పారు. చర్చల ప్రక్రియలో కొంత పురోగతి కనిపిస్తోందని పేర్కొన్నారు.

## సీబీఎస్ఈ నూతన చైర్మన్‌గా మందీప్ కే బండారి

సీనియర్ ఐఏఎస్ అధికారి మందీప్ కే బండారి సీబీఎస్ఈ నూతన చైర్మన్‌గా నియమితులయ్యారు. ఇటీవల ప్లస్ టూ పరీక్షల ఆన్ స్క్రీన్ మార్కుల్లో అవకతవకలతో తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న సీబీఎస్ఈని ఇకపై ఆయన నడింపించనున్నారు. తదుపరి చైర్మన్‌గా ఆయన నియామకానికి క్యాబినెట్ కమిటీ శుక్రవారం ఆమోదం తెలిపింది. సీబీఎస్ఈ చైర్మన్ పదవి తాత్కాలికంగా అడిషనల్ సెక్రటరీ స్థాయికి మారినందున ఆయన జీతభత్యాలు కూడా అదే ర్యాంకులో ఉండనున్నాయి. ఎంబీబీఎస్‌లో గోల్డ్ మెడలిస్ట్ అయిన మందీప్ 2001 బ్యాచ్ అగ్మట్ కేడర్ ఐఏఎస్. సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్‌కు కొత్త చైర్మన్ వచ్చేశారు. పరీక్షల్లో సంస్కరణల పరంగా ఇటీవల సవాళ్లు ఎదుర్కొన్న ఈ బోర్డు నూతన చైర్మన్‌గా ఐఏఎస్ అధికారి మందీప్ కే బండారి నియమితులయ్యారు. దాదాపు రెండు దశాబ్దాలకు పైగా పరిపాలనా విభాగంలో సేవలందించిన ఆయన.. ఇక విద్యా వ్యవస్థ పురోగతిలో భాగం కానున్నారు. మాజీ డాక్టర్ అయిన మందీప్.. 2001 బ్యాచ్ అగ్మట్ కేడర్ ఐఏఎస్.

# కరవు సీమ నుంచి కలల సాకారం వైపు

ఉమ్మడి ప్రకాశంతో కలిపి రాయలసీమలోని 10 జిల్లాల్లో 201 క్లస్టర్లతో రాయలసీమ ఇంటిగ్రేటెడ్ హార్టీకల్చర్ హబ్ గా అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. సచివాలయంలో ఈ అంశంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో సుమారు రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులతో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు అక్టోబరు 2న శ్రీకారం చుట్టనున్నట్టు సీఎం స్పష్టం చేశారు. ఇందులో ప్రభుత్వం రూ.40 వేల కోట్లు, ప్రైవేటు రంగం రూ.60 వేల కోట్ల పెట్టుబడులతో రాయలసీమ ప్రాంతాన్ని ఉద్యాన పంటల హబ్ గా తీర్చిదిద్దుతామన్నారు. రాయలసీమ హార్టీకల్చర్ హబ్ కార్యక్రమంలో రైతులు, ప్రజలను పెద్దఎత్తున భాగస్వాములను చేస్తూ పండుగలా నిర్వహించాలని సూచించారు. ప్రతి రైతూ ఇదే నా భవిష్యత్తు అనే భావన కలిగేలా కార్యక్రమాలు ఉండాలని అన్నారు. గతంలో రాయలసీమలో తీవ్రమైన కరవు, వర్షాభావ పరిస్థితులు ఉండేవని.. ఇప్పుడు ఆ పరిస్థితులను మార్చి అభివృద్ధి దిశగా వివిధ కార్యక్రమాలు చేపట్టామని సీఎం పేర్కొన్నారు. సూక్ష్మ సేద్యం నుంచి హంద్రీనీవా, గాలేరు-నగరి ప్రాజెక్టుల ద్వారా కరవు సీమకు నీటిని తరలించడంతో పాటు, ఫామ్ పాండ్లు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం వంటి చర్యలతో వ్యవసాయానికి అనుకూల వాతావరణం ఏర్పడిందన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా సుమారు 660 కిలోమీటర్ల మేర కుప్పం వరకు నీటిని తీసుకెళ్లగలిగామని తెలిపారు. కియా నుంచి ఆమ్కా డిఫెన్సు ప్రాజెక్టు వరకూ పరిశ్రమల ఏర్పాటుతో రాయలసీమలో పారిశ్రామిక మార్పు చోటుచేసుకుందని, ఇప్పుడు ఉద్యాన రంగం ద్వారా తదుపరి స్థాయి ఆర్థిక పరివర్తన సాధించాలని సీఎం ఆకాంక్షించారు. కరువును అవకాశంగా మార్చుకుని క్షామం నుంచి అభివృద్ధి వైపు రాయలసీమ రూపాంతరం చెందుతోందని అన్నారు. 10 జిల్లాల్లోని 201 క్లస్టర్లలో ఉద్యాన పంటలు, ఎఫ్‌పీఓలు, ఆహార శుద్ధి పరిశ్రమలు, మార్కెటింగ్ వ్యవస్థలను అనుసంధానం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. క్లస్టర్, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయుల్లో రైతు ఉత్పత్తిదారుల సంస్థలను బలోపేతం చేయాలని సూచించారు. డ్వాక్రా సంఘాల తరహాలో రైతులు పరస్పరం సహకరించుకుంటూ ఎఫ్‌పీఓలుగా ఏర్పడి తమ ఉత్పత్తులను సమష్టిగా మార్కెట్ చేసుకునే విధానాన్ని ప్రోత్సహించాలని చెప్పారు. ఉద్యాన పంటల సాగులో కొత్త రకాల పంటల ఎంపిక, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటు, మార్కెటింగ్ అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అంతర్జాతీయ డిమాండ్ ఉన్న పంటలపై దృష్టి సారించి ఫలితాలు సాధించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. రాయలసీమలో వివిధ రకాల పండ్లను ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉందని, ఇక్కడ ఉత్పత్తి అయ్యే అనేక రకాల పండ్లకు ప్రపంచ మార్కెట్‌లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలిపారు. రాయలసీమ ఇంటిగ్రేటెడ్ హార్టీకల్చర్ హబ్ ద్వారా వచ్చే 5-6 ఏళ్లలో రాయలసీమను తదుపరి స్థాయికి తీసుకెళ్లాలని సీఎం లక్ష్యంగా నిర్దేశించారు. జిల్లాల కలెక్టర్లు తమ ప్రాంతాల్లోని అవకాశాలను గుర్తించి వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి క్లస్టర్‌లో రైతులను చాంపియన్ ఫార్మర్లుగా రైతులను తీర్చిదిద్దేలా కార్యాచరణ ఉండాలని అన్నారు. అక్టోబరు 2న గాంధీ జయంతిని పురస్కరించుకుని ఇంటిగ్రేటెడ్ హార్టీకల్చర్ హబ్ కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషదాయకమని సీఎం వ్యాఖ్యానించారు. అలాగే ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు కూడా శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు. మన ఉద్యాన ఉత్పత్తులు విదేశీ మార్కెట్లకు ఎగుమతి చేసేలా ఈ హబ్ కు శ్రీకారం చుడుతున్నామని స్పష్టం చేశారు. ఉమ్మడి ప్రకాశం సహా రాయలసీమ జిల్లాల్లోని 201 క్లస్టర్ల లోని రైతులను కూడా వర్చువల్ గా ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని సూచించారు. 3 వేల పైచిలుకు రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శనలు క్లస్టర్ వారీగా కార్యక్రమాలు నిర్వహించి ఉద్యాన హబ్ ఆవిర్భావాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని చెప్పారు. రాయలసీమ సంస్కృతి ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. క్లస్టర్ స్థాయిలో వర్క్‌షాప్‌లు, ట్రాక్టర్ ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించారు. ఉద్యాన పంటల సాగు ద్వారా రైతుల జీవితాల్లో వచ్చిన మార్పులను ప్రజలకు తెలియజేయాలని సీఎం సూచించారు. ఉద్యాన పంటల ద్వారా పెరిగిన రైతుల ఆదాయం, కొత్త పంటలతో వారి జీవన ప్రమాణాలు ఎలా మారాయన్న అంశాలను తెలియచెప్పాలని స్పష్టం చేశారు. రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌నూ ప్రజలు స్వాగతించేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ రంగంపై పడే ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఉత్పత్తి, వినియోగం, వాణిజ్య అవకాశాలను పరిగణనలోకి తీసుకుని పంటల ప్రణాళిక రూపొందించాలని సూచించారు. శనగ, మినుము, పెసర, కంది, రాగులు, మొక్కజొన్న, జొన్నలు, ఉల్లి తదితర పంటల సాగు, కొనుగోళ్లు, కనీస మద్దతు ధరల అంశాలపై కేంద్రాన్ని సంప్రదించాలని నిర్ణయించారు. ప్రత్యామ్నాయ పంటల ద్వారా ప్రతీ ఎకరానూ సాగులోకి తీసుకు రావటం ద్వారా ఎల్ నినో ప్రభావాన్ని పూర్తి స్థాయిలో ఎదుర్కోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖలో ఏఐ ఆధారిత విశ్లేషణ వ్యవస్థను ఉపయోగించి ఏ ప్రాంతంలో ఏ పంట సాగు చేస్తే రైతులకు, వినియోగదారులకు ప్రయోజనం ఉంటుందో గుర్తించాలని సూచించారు. ద్రవ్యోల్బణం పెరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పప్పు దినుసులు, చిరు ధాన్యాల లాంటి 14 రకాల పంటల ధరలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, రైతులకు గిట్టుబాటు ధర లభించేలా, వినియోగదారులకు ధరల భారం పడకుండా సమతుల్య విధానం అవలంబించాలని సూచించారు. ఇకపై ప్రతి వారం ద్రవ్యోల్బణంపై సమీక్ష నిర్వహిస్తానని సీఎం తెలిపారు. ఆరోగ్యపరంగా ప్రజలు వంటనూనె వినియోగాన్ని పరిమితం చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. రాగి, జొన్న, సజ్జ తదితర చిరు ధాన్యాల వినియోగాన్ని పెంచేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు

## ప్రజల సందేహాలను ఈసీ నివృత్తి చేయాలి

కానీ ప్రజల్లో నెలకొన్న సందేహాలను ఎన్నికల సంఘం నివృత్తి చేయాలి. ..ఆరోపణలు--ప్రత్యారోపణలకు పరిమితం కాకుండా ఏయే అంశాలపై అభ్యంతరాలు నమోదయ్యాయి?. వాటిపై ఏ చర్యలు తీసుకున్నారో ప్రజలకు తెలియాలి. ఓటర్ల జాబితాలో పేర్ల చేర్పులు, తొలగింపులు, పునరుద్ధరణ ప్రక్రియ ఎంత పారదర్శకంగా జరిగింది?. ఓటర్ల జాబితాల నిర్వహణలో క్షేత్రస్థాయి అధికారులకు ఎంత స్వతంత్రత ఉంది?. అనే అంశాలపై స్పష్టత అవసరం. ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడం, ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకాన్ని కలిగించటం అత్యంత ముఖ్యం. ప్రజాస్వామ్యంలో పారదర్శకత ఉండటమే కాదు. పారదర్శకత ఉందనే నమ్మకం కూడా ప్రజలకు కలగాలి. 2023లో తీసుకొచ్చిన నూతన చట్టానికి మేము మద్దతు ఇచ్చాం. కానీ ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఆ చట్టాన్ని మరోసారి సమీక్షించాల్సిన అవసరం ఉంది ..ఎన్నికల సంఘంపై ఎలాంటి అనుమానాలకు తావులేకుండా చూడాలి. ప్రజల్లో విశ్వాసాన్ని పెంచే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఎన్నికల కమిషనర్ల నియామకానికి ప్రధానమంత్రి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభ ప్రతిపక్ష నేత సభ్యులుగా ఉండే ముగ్గురు సభ్యుల కమిటీ విధానాన్ని తిరిగి తీసుకు రావాలి. ఆ మేరకు చట్ట సవరణపై ఆలోచించాలి. విద్యార్థే పరీక్ష పెట్టే వారిని నియమించే పరిస్థితి ఉంటే.. ఆ వ్యక్తి ఎంత నిజాయితీపరుడైనా అనుమానాలకు తావిస్తుంది.

**అందుకే నియామకాలు పారదర్శకంగా ఉండేలా వ్యవస్థ ఉండాలి**

..అలాంటి మార్పు ఎన్నికల సంఘం ప్రతిష్ఠను, దానిపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లో ాన×= ప్రక్రియ సందర్భంగా ప్రతిపక్షంగా మేము అనేక అభ్యంతరాలను చెప్పాం. కానీ వాటికి సరైన స్పందన ఎన్నికల సంఘం నుండి రాలేదు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన డీలిమిటేషన్ ప్రక్రియలోనూ.. వార్డులు, డివిజన్ల పునర్విభజనపై ప్రతిపక్షంగా మేము అనేక అభ్యంతరాలను తెలిపాం. కానీ వేటినీ పరిగణనలోకి తీసుకోకపోవటం ఆందోళనకరం. ఇలాంటి పరిస్థితులే ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో సందేహాలకు కారణమవుతాయి ..అందుకే పారదర్శకత, జవాబుదారీతనం ఎన్నికల వ్యవస్థకు ప్రాథమిక ప్రమాణాలుగా ఉండాలి. ప్రతి అర్హుడైన పౌరుడి ఓటు హక్కును కాపాడటం.. ఎలాంటి భయం లేదా అనుమానం లేకుండా ఆ హక్కును వినియోగించుకునేలాఖుండాలి. ఆ వ్యవస్థను బలోపేతం చేయడం ఎన్నికల వ్యవస్థ ముందున్న అత్యంత ముఖ్యమైన బాధ్యత" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

## 'జ్ఞానేష్ కుమార్‌కు పద్మభూషణ్ ఇవ్వాలి'

**బెంగాల్ బీజేపీ చీఫ్ వ్యాఖ్యలు**

**విమర్శల వేళ, సీఈసీ జ్ఞానేష్ కుమార్‌కు బెంగాల్ బీజేపీ అధ్యక్షుడి మద్దతు..**

**సీఈసీకి "పద్మ భూషణ్" ఇవ్వాలని డిమాండ్..!**

**బెంగాల్‌లో ఎన్నికల నిర్వహణపై ప్రశంసలు..!**

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌పై కాంగ్రెస్‌తో సహా ఇతర ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్న వేళ, బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు ప్రశంసించారు. బెంగాల్ బీజేపీ చీఫ్ సమీక్ భట్టాచార్య మాట్లాడుతూ.. బెంగాల్‌లో స్వేచ్ఛాయుత, ప్రశాంతమైన ఎన్నికలు నిర్వహించడంలో, ఓటర్ల జాబితాను సవరించడంలో జ్ఞానేష్ కుమార్ కీలక పాత్ర పోషించారని అన్నారు. ఇందుకు ఆయనను పద్మ అవార్డుతో సత్కరించాలని అన్నారు. ఆయనకు 'పద్మ భూషన్" ఇవ్వాలని కోరారు. పశ్చిమ బెంగాల్‌లో గతంలో ఎన్నికల సమయంలో భయం, ఒత్తిడి వాతావరణం ఉండేదని, ఇప్పుడు ప్రజలు ఎలాంటి హింస లేకుండా ఓటు హక్కును వినియోగించుకోగలుగుతున్నారని భట్టాచార్య అన్నారు. బెంగాల్ సరిహద్దు రాష్ట్రం కావడంతో ఓటర్ల జాబితాలో అక్రమంగా చేరిన వ్యక్తుల పేర్లు తొలగించడం అవసరమని అన్నారు. ఎన్నికల సంఘం అనర్హుల పేర్లు తొలగించిందని చెప్పారు. ఇదిలా ఉంటే, ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక రాజకీయ వేడిని పుట్టించింది. ఎస్ఐఆర్ సహా, ఓటర్ల నమోదు ప్రక్రియలో





ఎన్నికల కమిషన్లు సుఖ్‌బీర్ సింగ్ సందు, వివేక్ జోషి గత 10 నెలల్లో కనీసం 10 సందర్భాల్లో ఎన్నికల సంఘం నిర్ణయాలు, ఆదేశాలపై అభ్యంతరం తెలిపారని నివేదించింది. ఓటర్ల నమోదు, ఎస్ఐఆర్, పేర్ల తొలగింపు, ఫారం-6 మార్పులు, ఓటర్ల డేటా బేస్ వంటి అంశాలు ఈ నివేదికలో ఉన్నాయి. అయితే, ఈ నివేదికపై స్పందిస్తూ.. అంతర్గత చర్చల్లో వేర్వేరు అభిప్రాయాలు, సూచలను, లిఖితపూర్వక వ్యాఖ్యలు రావడం సాధారణ ప్రక్రియలో భాగమే అని చెప్పింది. ఎస్ఐఆర్ సహా అన్ని నిర్ణయాలను ముగ్గురు కమిషనర్లు ఏకగ్రీవ ఆమోదంతో తీసుకున్నారని ఈసీ స్పష్టం చేసింది. మరోవైపు, ఈ వివాదంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## స్టాలిన్ సర్.. నోరు విప్పండి

మైనర్లపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న గ్రానైట్ వ్యాపారి ఆర్ వీరమణి కేసు తమిళనాడులో తీవ్ర వివాదంగా మారింది. ఈ కేసును ప్రస్తావిస్తూ సీఎం విజయ్, డీఎంకే పార్టీ, మాజీ సీఎం ఎంకే స్టాలిన్‌పై విమర్శలు చేశారు. అక్టోబర్ 6న జరగనున్న మధురాంతకం అసెంబ్లీ ఉపఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విజయ్, స్టాలిన్‌ను టార్గెట్ చేస్తూ ప్రశ్నించారు. "స్టాలిన్ సర్ నోరు విప్పండి" అని అడిగారు. డీఎంకే ప్రభుత్వ హయాంలో వీరమణిపై ఫిర్యాదు నమోదైనా కేసు ముందుకు సాగలేదని, దర్యాప్తు ప్రశ్నార్థకంగా ఉందని విజయ్ ఆరోపించారు. వీరమణి కేసు 2025 అక్టోబర్‌లోనే పోలీసుల దృష్టికి వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. బాలల హక్కుల కార్యకర్త ద్వారా, బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న వీడియోలు ఉన్న పెన్‌డ్రైవ్ పోలీసులకు అందింది. ఆ తర్వాత వీరమణిపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ప్రాథమిక దర్యాప్తు 5 నెలల కొనసాగిన తర్వాత సరైన ఆధారాలు లేవనే కారణంతో పోలీసులు క్లోజర్ రిపోర్ట్ దాఖలు చేశారు. వీడియో ఒరిజినల్ కాపీ లభించకపోవడం, వీడియోలో ఉన్న బాలికల్ని గుర్తించలేకపోవడం వంటి అంశాలు కూడా అప్పట్లో దర్యాప్తులో ప్రస్తావించారు. అయితే, పోక్సో కేసు ఈ క్లోజర్ రిపోర్టును అంగీకరించలేదు. మరింత దర్యాప్తు చేయాలని ఆదేశించింది. విజయ్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ కేసులో వీరమణితో పాటు ఆయన సహాయకులు శాంతి, మహేంద్ర సిమ్సన్‌ను అరెస్ట్ చేశారు. ఈ కేసులో బాధితుల్ని గుర్తించి వారి వాంగ్మూలాలు తీసుకున్నారు. విజయ్ ఈ కేసుపై మాట్లాడుతూ.. ఈ కేసులో డీఎంకే, అన్నాడీఎంకే మధ్య అవగాహన ఉందని ఆరోపించారు. మరోవైపు, ఈ కేసులో తనపై వస్తున్న ఆరోపణల్ని ఎంకే స్టాలిన్ ఖండించారు. తన ప్రభుత్వం వీరమణిని కాపాడేందుకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని చెప్పారు. వీరమణి, అతడికి సహకరించినవారు చట్టపరంగా శిక్ష ఎదుర్కోవాల్సిందే అని అన్నారు. టీవీకే దీనిని రాజకీయం కోసం ఉపయోగిస్తోందని విమర్శించారు.

## భజన క్లబ్బింగ్‌లో మోడీ

ఢిల్లీలో నిర్వహించిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో ప్రధాని మోడీ యువతతో కలిసి 'భజన్ క్లబ్బింగ్'లో పాల్గొన్నారు. సంప్రదాయ భక్తి గీతాలను ఆధునిక సంగీత కచేరీల తరహాలో ఆలపిస్తూ, చప్పట్లు కొడుతూ, కంజర వాయిస్తూ ఉత్సాహపరిచారు. ఢిల్లీలోని దీన్ దయాళ్ ఉపాధ్యాయ పార్క్‌లో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో యువతతో కలిసి భక్తి గీతాలను ఆస్వాదించారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 110వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముందు వరుసలో కూర్చున్న ప్రధాని మోడీ.. భజనలకు అనుగుణంగా చప్పట్లు కొట్టారు. ఒక భజన సమయంలో కంజర వాయిద్యాన్ని కూడా వాయిస్తూ కనిపించారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఎక్కువ మంది యువతే ఉండటం విశేషం. భజనలతో పాటు యువత చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

**గతంలోనూ మోడీ ప్రస్తావన :** 'భజన్ క్లబ్బింగ్' గురించి ప్రధాని మోడీ గతంలో కూడా ప్రస్తావించారు. 'మన్ కీ బాత్' కార్యక్రమంలో యువత సంప్రదాయ భక్తి సంగీతాన్ని ఆధునిక శైలితో మేళవిస్తూ కొత్త పద్ధతుల్లో ఆధ్యాత్మికతకు చేరువవుతున్న తీరు ఆసక్తికరంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరిగిన కార్యక్రమంలోనూ ఈ ట్రెండ్‌ను ప్రస్తావించారు.

**దేశంలోనే కాదు.. విదేశాల్లోనూ :** భజన్ క్లబ్బింగ్ కార్యక్రమాలు ప్రస్తుతం ఢిల్లీ సహా పలు నగరాల్లో నిర్వహిస్తున్నారు. 2026లో ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన పలు కాలేజీల్లో కూడా భజన్ క్లబ్బింగ్ కార్యక్రమాల సిరీస్ నిర్వహించారు. సంప్రదాయ భక్తి సంగీతాన్ని యువతకు చేరువ చేసేలా ఆధునిక సంగీత శైలులను ఉపయోగించడం ఈ కార్యక్రమాల ప్రత్యేకతగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో నిర్వహించిన భజన్ క్లబ్బింగ్ కార్యక్రమంలో ప్రధాని మోడీ యువతతో కలిసి పాల్గొనడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## ఎడిటోరియల్
EDITORIAL

# ఎన్నికల సంఘం తొండాట

ఎన్నికల సంఘం పనితీరు రోజురోజుకూ అనుమానాస్పదం అవుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. ప్రజాస్వామ్య వ్యవస్థ ఆరోగ్యానికి ఇది ఏమాత్రం మంచిది కాదు. ఎన్నికల కమిషన్ 'సర్' ప్రక్రియ నిర్వహణలో ప్రధాన కమిషనర్ (సీఈసీ)కి, ఇద్దరు కమిషనర్లకు మధ్య అభిప్రాయభేదాలు పొడసూపడం, అవి చినికి చినికి గాలివానగా మారి మీడియాకు పొక్కడంతో ఇప్పటివరకు ఊహాగానాల రూపంలో కొనసాగిన అనుమానాలు ఇపుడు బలపడ్డాయి. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ పనితీరు మొదటి నుంచీ వివాదాస్పదంగానే ఉంటూ వచ్చింది. ఇప్పుడు ఆయన పనితీరుపై ఏకంగా కేంద్ర క్యాబినెట్ సెక్రటరీకి కమిషనర్లు ఫిర్యాదు చేసినట్టు వెలువడిన వార్తలు కమిషన్ కన్నా ఎక్కువగా ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలో పడవేశాయి. ఎన్నికల వ్యవస్థ పారదర్శకత, నిష్పాక్షికతపై నీలినీడలు అలుముకోవడం విచారకరం. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) మొదలైనప్పటి నుంచీ దాని తీరుపై విమర్శలు వెల్లువెత్తుతుండటం తెలిసిందే. అది సవరణ కాదని, పాలక పక్షానికి అనుకూలంగా ఓట్ల తొలగింపు మాత్రమేనని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. దీనికితోడు సీఈసీ వ్యవహార శైలి కూడా అభ్యంతరకరంగా ఉండటంతో కమిషన్ విశ్వసనీయత దెబ్బతిన్నది. ఆయన ఎన్నికల అధికారిలా కాకుండా చవకబారు రాజకీయ నాయకునిలా మాట్లాడుతుండటం చర్చనీయాంశమవుతున్నది. ఆటలో రిఫరీ తటస్థంగా ఉండాలి అనేది వేరే చెప్పాల్సిన పనిలేదు. పార్టీలు తొండాట ఆడకుండా చూడాల్సిన ఎన్నికల సంఘం పక్షపాత వైఖరి అవలంబించినట్టు కనిపించడం ఏమాత్రం అభిలషణీయం కాదు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా సాగకపోతే ప్రజాస్వామ్యమే అర్థరహితం అవుతుంది. ఇటీవలి కాలంలో, మరీ ముఖ్యంగా కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టాక ఒకటొకటిగా రాజ్యాంగ సంస్థలు తమ స్వతంత్ర ప్రతిపత్తిని తాకట్టు పెట్టి సర్కార్‌కు 'జీ హుజూర్.. జో హుకుం'గా తయారు కావడమనే విపరీత ధోరణి మొదలయ్యింది. ఆ జాబితాలో ఎన్నికల సంఘం చేరడం ప్రజాస్వామ్యానికి ఉత్పాతమే. ఇటీవలి కాలంలో ఈసీ పాలక పక్షానికి పూర్తి అనుకూలంగా వ్యవహరించడంతో ఆ అనుమానాలు బలపడుతున్నాయి. టీఎన్ శేషన్ సీఈసీగా ఉన్నరోజుల్లో ఏకవ్యక్తి ఆధిపత్యం పతాకస్థాయికి చేరుకోవడంతో భిన్నమైన ఆలోచనలకు వీలు కల్పిస్తూ ముగ్గురు కమిషనర్ల పద్ధతి ప్రవేశపెట్టారు. అయినప్పటికీ సదరు ముప్పేటవ్యవస్థను తోసిరాజని ప్రస్తుత సీఈసీ ఇష్టారాజ్యం చెలాయిస్తున్నారని అనడానికి గత 10 నెలల కాలంలో 14 సార్లు కమిషనర్లు ఫిర్యాదు చేయడంతో కమిషన్ వ్యవహారశైలిపై ప్రశ్నలు రేకెత్తుతున్నాయి. కమిషనర్లు సీఈసీపై చేసిన ఫిర్యాదుల్లో ప్రధానమైనవి ఎన్నికల డాటాబేస్ కేంద్రీకరణ, ఎలాంటి చట్టపరమైన మద్దతు లేకుండానే ఫామ్ 6 మార్చేయడం, ఓటర్ల చేర్పునకు వ్యతిరేకంగా అప్పీళ్లను అనుమతించడం వంటివి ఉన్నాయి. ముఖ్యంగా గోవాలో అర్హులైన 97 మంది ఓటర్లకు జాబితాలో చోటు దక్కకపోవడం అనేది మరో ఫిర్యాదు. తనమీద కమిషనర్లే ఫిర్యాదులు చేస్తుంటే సీఈసీ మాత్రం 'ఏకగ్రీవ నిర్ణయాలు తీసుకున్నట్టు' బుకాయించడం ఏ మాత్రం సరైంది కాదు. ఇదంతా చినికి చినికి కాలివానగా మారిన ట్టు తాజాగా కమిషనర్ల ఎంపిక ప్రక్రియ కూడా వివాదాల్లో చిక్కుకోవడం చాలా దారుణం. ఎంపిక కమిటీలో ప్రధాని, ప్రతిపక్ష నేత, సీజేఐ ఉండాలని సుప్రీంకోర్టు ఇదివరకు సూచించింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆ సూచనను తుంగలో తొక్కి సీజేఐ స్థానంలో కేంద్ర హోంమంత్రిని చేరుస్తూ 2023లో చట్టం తెచ్చింది. ఈ కేసుపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం విస్తృత స్థాయిలో ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి దానిని పంపించాలని నిర్ణయించడం సమస్య తీవ్రతను తెలియజేస్తున్నది. సీజేఐని తప్పించి కేంద్ర మంత్రిని చేర్చడం సర్కార్ చేతికి వీటో ఇవ్వడమేనని, తర్కానికి నిలువని ఈ చర్య ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపిస్తున్నదని ఈ సందర్భంగా ధర్మాసనం ఎత్తిచూపడం సర్కార్‌కు చెంపపెట్టు. ఈ వివాదాల నేపథ్యంలో సీఈసీ రాజీనామాకు విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఎన్నికల వ్యవస్థ గౌరవమర్యాదల కోసమైనా ఆయన పదవి నుంచి వైదొలగడం విజ్ఞత కలవారు చేసే పని. కేంద్రం కూడా అనుమానాల నివృత్తికి వివాదంపై ప్రత్యేక సమగ్ర దర్యాప్తు జరిపించడమూ అవసరమే. అయితే బీజేపీ సర్కార్ దానికి సిద్ధపడుతుందనుకోవడం అత్యాశే!



## పెన్షన్ లబ్ధిదారుల పరిశీలన



ఖానాపూర్, సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : ఖానాపూర్ మండలంలోని అడవి సారంగాపూర్ గ్రామంలో ఒంటరి మహిళలు, వితంతు పెన్షన్ లబ్ధిదారుల వివరాల పరిశీలన కార్యక్రమం శుక్రవారం జరిగింది. మండల వ్యవసాయ అధికారి జగదీశ్వర్ ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అర్హత, పెన్షన్‌కు సంబంధించిన వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంకుశ్‌రావు, ఉపసర్పంచ్ బీర్సావ్, పంచాయతీ కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు. గ్రామస్థులు ఈ పరిశీలనతో అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## యువకుడు శ్రీరాం గణేశ్‌కు 'ట్రైన్ ది ట్రైనర్' సర్టిఫికేట్ ధ్రువీకరణ



ఖానాపూర్, సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ట్రైన్ ది ట్రైనర్' శిక్షణను ఖానాపూర్‌కు చెందిన శ్రీరాం గణేశ్ విజయవంతంగా పూర్తి చేశారు. నిర్మల్‌లో జరిగిన మెగా ఇంపాక్ట్ కార్యక్రమంలో ఇంపాక్ట్ క్లబ్ వ్యవస్థాపకుడు డా. గంపా నాగేశ్వరరావు, రీజియన్--19 అధ్యక్షుడు వాడేకర్ లక్ష్మణ్ సమక్షంలో ఆయన ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఈ శిక్షణ ద్వారా ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, యువత, విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం, సంభాషణా నైపుణ్యాలు, ప్రేరణ, నాయకత్వ వికాసం వంటి అంశాల్లో మార్గదర్శకత్వం అందించేందుకు అవసరమైన జ్ఞానం, ఆచరణాత్మక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నట్లు శ్రీరాం గణేశ్ తెలిపారు. విద్యార్థులు, యువతలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, లక్ష్యసాధన, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. "నేర్చుకోండి--ఎదగండి--సేవ చేయండి--నాయకత్వం వహించండి--ప్రభావాన్ని సృష్టించండి" అనే ధ్యేయంతో సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి కృషి చేస్తానని అన్నారు.

## తెలంగాణ వార్తలు
TELANGANA NEWS

## బాలవికాస్ వాటర్ ప్లాంట్ల పరిశీలించిన కేడం లింగమూర్తి



హుస్నాబాద్, సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : బాలవికాస వాటర్ ప్లాంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేడం లింగమూర్తి హుస్నాబాద్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న వాటర్ ప్లాంట్లను సందర్శించి పరిశీలించారు. గాంధీనగర్, గొల్లకుంట, పోతారం, ఉమ్మాపూర్, రాములపల్లి గ్రామాల్లో ప్లాంట్ల పనితీరు, నిర్వహణ, రికార్డులు, తాగునీటి సరఫరా విధానాన్ని పరిశీలించారు. యంత్ర లోపాలతో పనిచేయని ప్లాంట్లను గుర్తించి త్వరితగతిన మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలని ప్రతినిధులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా సుమారు 1,600 వాటర్ ప్లాంట్లు సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్నాయని, అవసరమైన గ్రామాల్లో కొత్త ప్లాంట్ల ఏర్పాటుకు పరిశీలిస్తున్నామని తెలిపారు. హుస్నాబాద్‌లో ప్రస్తుతం ఒక ప్లాంట్ నడుస్తుండగా, త్వరలో మరో రెండు ప్లాంట్లను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ ఫ్రాన్సిస్ రెడ్డి, మేనేజర్ మధుసూదన్‌రెడ్డి, జోనల్ డైరెక్టర్ రామలింగారెడ్డి, కోఆర్డినేటర్ నరేష్, ఫీల్డ్ కోఆర్డినేటర్ మల్లికార్జునరెడ్డి, సభ్యులు, గ్రామాల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## నూతన దంపతుల వినూత్న కార్యక్రమం



ఖానాపూర్, సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : మస్కాపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పెళ్లి రిజిస్ట్రేషన్‌తో పాటు మొక్కలు నాటే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన నూతన వధూవరులు దాసరిగౌండ శ్రీనివాస్, బండి జ్యోతి పెళ్లి రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన అనంతరం వారి జ్ఞాపకార్థంగా రెండు మొక్కలను నాటారు. వివాహ రిజిస్ట్రేషన్‌తో పాటు మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్యానికి దోహదపడుతుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధోనికేని లక్ష్మి, ఉపసర్పంచ్ ధోనికేని వెంకటేష్, కార్యదర్శి రాజు, గ్రామస్తులు ధోనికేని దయానంద్, భీమన్న, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు ఈ వినూత్న కార్యక్రమాన్ని అభినందిస్తూ, ప్రతి వివాహ వేడుకలో ఇలాంటి పర్యావరణ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

## ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహణ



ఖానాపూర్, సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : రాజురా జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగంపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ కవర్లు, బ్యాగులు, ఇతర వస్తువులను వాడకుండా ప్రత్యామ్నాయ వస్తువులను ఉపయోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి కలిగే నష్టాలను వివరించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. మార్కెట్‌కు వెళ్ళినప్పుడు గుడ్డ సంచులను వెంట తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేగంటి మల్లేష్‌యాదవ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డా. సన్నిత్‌కుమార్, నాయకులు సంజీవ్, ప్రవీణ్, వెంకటరమణ, కార్యదర్శి ముత్యంరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహణ



హుస్నాబాద్, సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : పట్టణంలో పరిసరాల పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా మున్సిపల్ ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు వ్యాపించకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పూల కుండీలు, పాత టైర్లు, రంజాన్‌లు, కొబ్బరి బొండాలలో నీరు నిల్వ ఉంటే తొలగించుకోవాలని, తాగునీటి డ్రమ్ములు, ట్యాంకులకు మూతలు బిగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆమె కోరారు. కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్, డాక్టర్ శ్రీనివాస్, సి హెచ్ ఓ మోహన్, ఏఎన్ఎం కవిత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పర్యాటక క్లబ్ పోటీల్లో జూనియర్ కళాశాల విద్యార్థులకు తృతీయ బహుమతి



హుస్నాబాద్, సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఈ నెల 22, 23 తేదీల్లో నిర్వహించిన పర్యాటక క్లబ్ పోటీల్లో హుస్నాబాద్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు తృతీయ బహుమతి సాధించారు. హుస్నాబాద్ పట్టణం, పరిసర ప్రాంతాల్లోని చారిత్రక, వారసత్వ కట్టడాలు, పర్యాటక ప్రాంతాలపై విద్యార్థులు రూపొందించిన వీడియోలకు ఈ బహుమతి లభించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చెన్నూరి గంగాధర్, అధ్యాపకులు విజేత విద్యార్థులను అభినందించి పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. అనంతరం వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు, అధ్యాపకులు సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్.ఎస్. రాజు, ఎస్. సత్యనారాయణ, వి. సదాశివ్, వి. రజని, బి. ఎల్లయ్య, బి. వాల్య, ఎస్. వెంకట ముత్యం, సిహెచ్. విద్యాసాగర్, పి. చంద్రమోహన్, టి. రణధీర్ కుమార్, సిహెచ్. రాజిరెడ్డి, ఎస్. అశోక్, ఎం. వెంకటేష్, ఏ. మమత, గ్రంథపాలకులు ఆర్. వాసవి, వెంకటసాయి, శ్వేతతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా చేనేత చీరలు ఉత్పత్తి చేస్తున్న యజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



సిరిసిల్ల, సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : పవర్‌లూమ్స్‌పై అక్రమంగా చేనేత చీరలు ఉత్పత్తి చేస్తున్న యజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం చేనేత జౌళి శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు ముశం రమేష్ మాట్లాడుతూ చేనేత రిజర్వేషన్ చట్టాన్ని ఉల్లంఘిస్తూ కొందరు యజమానులు కార్మికుల కష్టాన్ని దోచుకుని కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని ఆరోపించారు. కార్మికులు నెల రోజులుగా సమ్మె చేస్తున్నా యజమానులు కనికరం చూపడం లేదని మండిపడ్డారు. కార్మికుల ఫిర్యాదు మేరకు చేనేత జౌళి శాఖ ఏడీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు లేఖ పంపి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పవర్‌లూమ్స్‌పై చేనేత ఉత్పత్తి కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. గతంలో చట్టాన్ని ఉల్లంఘించి కోట్లు సంపాదించిన యజమానులపై ఏసీబీ అధికారులు దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కోడం రమణ, చిరంజీవి, వీరేశం, మార్కండేయులు, ప్రతాప్, ఆనందం, గుండేటి శ్రీనివాస్, గుండేటి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలల పరిరక్షణ మనందరి బాధ్యత



హుస్నాబాద్, సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : సిద్ధిపేట జిల్లా కోహెడ మండలం సముద్రాల గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ అట్ల శ్రీనివాస్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటైంది. ఈ సందర్భంగా బాలల పరిరక్షణ అధికారి రాజు మాట్లాడుతూ బాలల హక్కులు, రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పోక్సో చట్టం--2012, విద్యా హక్కు చట్టం--2009పై అవగాహన కల్పించారు. బాలలకు సంబంధించిన సమస్యలు ఉంటే 1098 బాలల సహాయవాణికి ఫోన్ చేయాలని సూచించారు. తరువాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బాలల హక్కులు, పరిరక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సింగరయ్య, వార్డు సభ్యులు, శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి సుశీల, పర్యవేక్షకురాలు కవిత, పంచాయతీ కార్యదర్శి జీవన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఈసీ రాజీనామా కోరుతూ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ నిరసన

ఖానాపూర్, సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : ఓట్ల చోరీ వ్యవహారంలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ తీసుకున్న నిర్ణయాలను నిరసిస్తూ ఈ నెల 28న నిర్మల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టనున్నట్లు ఖానాపూర్ ఎమ్మెల్యే, జిల్లా డీసీసీ అధ్యక్షుడు వెడ్మ బొజ్జు పటేల్ తెలిపారు. జ్ఞానేశ్‌కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ ఆదేశాలతో ఈ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నిరసనలో భాగంగా సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ దిష్టిబొమ్మ దహనం చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కుటుంబ సభ్యులంతా సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బొజ్జు పటేల్ కోరారు.

# సీనియర్ జర్నలిస్టు టీకే రమేష్‌కు పోలీసుల ఘన నివాళి



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** సీనియర్ జర్నలిస్టు టీకే రమేష్ గుండెపోటుతో హఠాన్మరణం చెందడంతో సుల్తానాబాద్‌లో పోలీసులు, విలేకరులు ఘనంగా నివాళులర్పించారు. డీసీపీ రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవి, ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐలు రంజిత్‌రావు, ప్రవీణ్‌కుమార్, ఎస్సైలు చంద్రకుమార్, అశోక్‌రెడ్డి, పోలీసు సిబ్బంది, మండల విలేకరులు పాల్గొన్నారు. డీసీపీ రామ్‌రెడ్డి మాట్లాడుతూ రమేష్ జర్నలిజం రంగానికి చేసిన సేవలు మరువలేనివని, ఆయన మృతి తీరని లోటని పేర్కొన్నారు. పోలీసు అధికారులు, విలేకరులు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# ఘనంగా దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**ఖానాపూర్/ పెద్దపల్లి/ సుల్తానాబాద్/ హుస్నాబాద్ , సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని ఖానాపూర్, పెద్దపల్లి, సుల్తానాబాద్ ప్రాంతాల్లో బీజేపీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ కార్యాలయాలు, మండల కేంద్రాల్లో ఆయన చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్దపల్లి పట్టణంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ భావన నేటికీ ప్రాసంగికమని పేర్కొన్నారు. ప్రజాసేవ, దేశసేవ పట్ల ఆయన చూపిన మార్గాన్ని ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సుల్తానాబాద్‌లో జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ జనసంఘ్ నిర్మాణంలో ఉపాధ్యాయ కీలక పాత్ర పోషించారని, ఆయన సిద్ధాంతాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఇక హుస్నాబాద్‌లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వలన సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఈనెల 27న హైదరాబాద్‌లో జరగనున్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలకు నేతన్నలు, బహుజన బిడ్డలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. బాపూజీ జీవితాంతం తెలంగాణ సాధన, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషి మనందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సంఘ ప్రతినిధులు పాల్గొని మహనీయుల సేవలను స్మరించారు.

# అదనపు కోర్టుతో సత్వర న్యాయం

**కక్షిదారుల వ్యయప్రయాసలు తగ్గుతాయి**

**పెండింగ్ కేసుల పరిష్కారానికి మరింత ఊతం : బార్ అధ్యక్షుడు అండేకార్ యాదిలాల్**



**ఆమనగల్లు, సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆమనగల్లు కోర్టుకు అదనపు కోర్టును కేటాయించడం ఈ ప్రాంత న్యాయ వ్యవస్థకు ఎంతో ఉపయోగకరమని ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండేకార్ యాదిలాల్ అన్నారు. ప్రభుత్వం, హైకోర్టు అదనపు కోర్టు ఏర్పాటుకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యాదిలాల్ మాట్లాడుతూ.. అదనపు కోర్టు అందుబాటులోకి రావడంతో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కార ప్రక్రియ వేగవంతమయ్యే అవకాశం ఉందన్నారు. న్యాయం కోసం కక్షిదారులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గడంతో సమయం, ఖర్చు ఆదా అవుతుందని పేర్కొన్నారు. ప్రాంతీయ అవసరాలను గుర్తించి అదనపు కోర్టు మంజూరుకు చొరవ చూపిన ముఖ్యమంత్రి, న్యాయశాఖ మంత్రి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి బార్ అసోసియేషన్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కోర్టు మంజూరుకు కృషి చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు. అదనపు కోర్టు ఏర్పాటుతో న్యాయ సేవలు మరింత అందుబాటులోకి వచ్చి, కక్షిదారులకు సత్వర న్యాయం అందే అవకాశం ఏర్పడిందని యాదిలాల్ పేర్కొన్నారు.

# మారథాన్‌లో పాల్గొననున్న హైకోర్టు న్యాయమూర్తి



**కరీంనగర్, సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇ.వి. వేణుగోపాల్ నేడు కరీంనగర్ జిల్లాకు విచ్చేయనున్నారు. ఆదివారం కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించే "కరీంనగర్ మారథాన్"లో ఆయన పాల్గొననున్నారు. మారథాన్‌తో పాటు కరీంనగర్‌లో నిర్వహించనున్న పలు కార్యక్రమాల్లో కూడా ఆయన పాల్గొననున్నారు.

# అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం వేడుకలు





**ఖానాపూర్/సిరిసిల్ల/హుస్నాబాద్ , సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** ఖానాపూర్ పట్టణంలో గణేష్ నవరాత్రులు అంగరంగ వైభవంగా ముగిశాయి. 11 రోజుల పాటు పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి చివరి రోజు డీజేలు, డోలు వాయిద్యాలు, నృత్యాలతో శోభాయాత్ర సాగి గోదావరిలో నిమజ్జనం చేశారు. హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. సిరిసిల్లలో వినాయక మండపాలు వినూత్న అలంకరణలతో భక్తులను ఆకట్టుకున్నాయి. శ్రీ వీరాంజనేయ యూత్ ఆధ్వర్యంలో యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారీ కింగ్‌కాంగ్, సింహం వేషధారణలు వీధుల్లో సందడి చేస్తూ చిన్నారులను, యువతను అలరించాయి. రాత్రి వేళ లైటింగ్, డీజే సౌండ్‌తో శోభాయాత్ర సందడిగా మారింది. హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం సముద్రాల గ్రామంలో ఆకర్షణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లడ్డూ, కలశం వేలం పాట రికార్డు స్థాయిలో జరిగింది. లడ్డూను సుంకరి సతీష్ రూ. 1,05,016కు, కలశాన్ని సుంకరి అజయ్ రూ. 1,09,116కు కైవసం చేసుకున్నారు. లక్కీ డ్రాలో పొన్నాల చైత్ర విజేతగా నిలిచింది. వినాయక ఉత్సవాలు ఆధ్యాత్మికతతో పాటు వినోదాన్ని పంచుతూ ప్రజలను ఆకట్టుకున్నాయి.

# మైనింగ్ క్రషర్ అనుమతులు రద్దు చేయాల్సిందే

**ఆకుతోటపల్లిలో ఆరో రోజుకు చేరిన రిలే దీక్షలు: శ్రీపాతి శశిధర్‌రెడ్డి**




**ఆమనగల్లు, సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆకుతోటపల్లి గ్రామ పరిధిలోని 302, 304 సర్వే నంబర్లలో మంజూరైన మైనింగ్ క్రషర్ అనుమతులను రద్దు చేయాలని శ్రీపాతి శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌తో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం ఆరో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని మైనింగ్ క్రషర్ అనుమతులపై అధికారులు సమగ్రంగా పరిశీలన చేయాలని కోరారు. ప్రజల ఆందోళనను అధికారులు పట్టించుకుని సమస్యకు పరిష్కారం చూపే వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని తెలిపారు. గ్రామ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. శుక్రవారం దీక్షలో బైరమోని మహేష్, దోనాదుల శ్రీను, షేక్ సాజీద్, బర్ల వెంకటయ్య, కార్తీక్‌రెడ్డి, బుచ్చయ్య, షఫీ, దొడ్డమోని కృష్ణ, శబాజ్, శ్రీపాతి సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం ప్రతిభకు అడ్డంకి కాకూడదు

**వైద్య విద్యార్థిని సరితకు రూ.లక్ష సాయం..**

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**



**ఆమనగల్లు, సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పేదరికం ప్రతిభకు అడ్డంకి కాకూడదని, ఆర్థిక ఇబ్బందులతో ప్రతిభావంతులైన విద్యార్థులు చదువును మధ్యలో ఆపే పరిస్థితి రాకూడదని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దండకు చెందిన నిరుపేద విద్యార్థిని గుద్దేటి సరిత పేదరికాన్ని అధిగమించి వైద్య విద్యలో సీటు సాధించిన విషయం తెలుసుకున్న ఆయన.. ఆమె చదువుకు అండగా రూ.లక్ష ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయినా సరిత తన పరిస్థితులను చూసి వెనుకడుగు వేయకుండా పట్టుదలతో చదివి వైద్య విద్యలో సీటు సాధించడం అభినందనీయమన్నారు. ఆమె తల్లి దినసరి కూలీగా పనిచేస్తూ కూతురి చదువుకు అండగా నిలవడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులకు సమాజం అండగా నిలవాలని, వైద్య విద్యకు సంబంధించిన ఫీజులు, వసతి, పుస్తకాలు తదితర ఖర్చులు కుటుంబానికి భారంగా మారకుండా తనవంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. సరిత తన వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి మంచి వైద్యురాలిగా ఎదగాలని, ముఖ్యంగా పేదలు, సామాన్య ప్రజలకు సేవ చేసే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈరోజు అందించే చిన్న సహాయం రేపు ఆమె జీవితంలో పెద్ద మార్పుకు కారణం కావాలని అన్నారు. విద్య కోసం చేసే సహాయం ఒక కుటుంబానికే కాకుండా భవిష్యత్ తరాలకు బలాన్నిస్తుందని పేర్కొన్నారు. సరిత తన లక్ష్యాన్ని చేరుకునే వరకు తన సహకారం, ప్రోత్సాహం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తనతో పాటు మరికొంత మంది దాతలు ముందుకు వచ్చి సరిత వైద్య విద్యకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రూ.లక్ష ఆర్థిక సాయం అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి సరిత, ఆమె తల్లి అలివేలు, కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు రామచంద్రయ్య, పంతుల నాయక్, శ్రీరాములు, నరేందర్‌గౌడ్, సీనియర్ నాయకులు పోలే వెంకటేశ్, కృష్ణ, అల్లాజీ, రామాంజనేయులు, శ్రీనునాయక్, చంద్రశేఖర్, కొండల్‌యాదవ్, రమేష్‌యాదవ్, రాహుల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణనాథుడి పూజలు

**వినాయక చవితి ఉత్సవాలు ఆధ్యాత్మికతకు ప్రతీక : మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి**



**ఆమనగల్లు, సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వినాయక ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యతను పెంపొందిస్తాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి ఉషస్వి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ 11వ వార్డు ఆదర్శనగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని శుక్రవారం ఆయన దంపతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఆదర్శనగర్ ఉత్సవ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ప్రజలంతా ఐకమత్యంతో పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# నీలకంఠ పాండుకు అభినందనల వెల్లువ



**బీజేపీ తలకొండపల్లి మండల అధ్యక్షుడిగా బాధ్యతలు**

**శాలువాతో సత్కరించిన నాయకులు**

**ఆమనగల్లు, సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బీజేపీ తలకొండపల్లి నూతన మండల అధ్యక్షుడిగా నీలకంఠ పాండు నియమితులైన సందర్భంగా శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ, బీజేపీ జిల్లా నాయకుడు పెరుమాళ్ల రాజు, మాజీ దళిత మోర్చా మండల అధ్యక్షుడు జోగు నర్సింహ, వంకేశ్వరం సిద్ధయ్య తదితరులు నీలకంఠ పాండుకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో నీలకంఠ పాండు విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించారు. మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. నూతన అధ్యక్షుడి నాయకత్వంలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పద్మ అనిల్ ముదిరాజ్, ఈసారి శ్రీకాంత్, విజయ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెంటమ్మ కుటుంబానికి అండగా ఉంటాం

**అంత్యక్రియలకు రూ.10 వేల సాయం : సర్పంచ్ బొప్పిడి గోపాల్**



**ఆమనగల్లు, సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గ్రామ పారిశుధ్య పరిరక్షణలో సేవలందించిన పారిశుధ్య కార్మికురాలు బ్యాగరి పెంటమ్మ మృతి బాధాకరమని రావిచేడ్ సర్పంచ్, జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు బొప్పిడి గోపాల్ అన్నారు. పెంటమ్మ మృతి విషయం తెలుసుకున్న ఆయన శుక్రవారం ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ.. పెంటమ్మ కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని, కష్టకాలంలో వారికి గ్రామపంచాయతీ పాలకవర్గం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆమె అంత్యక్రియల నిమిత్తం గ్రామపంచాయతీ పాలకవర్గం తరఫున రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. పెంటమ్మ కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బందరి యాదయ్య, వార్డు సభ్యులు రవికుమార్, అనిల్, భూపతి, సరిత, పంచాయతీ కార్యదర్శి తిరుపతి నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ దుర్గగుడి ఘాట్ రోడ్డుపై విరిగిపడ్డ కొండచరియలు

అమరావతి : విజయవాడ దుర్గగుడి ఘాట్ రోడ్డుపై కొండచరియలు విరిగిపడ్డాయి. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఘాట్‌రోడ్‌లో మరమ్మతుల కారణంగా రోడ్డును మూసివేసిన సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటన పై మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి అధికారులను అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు .అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఐలమ్మ వర్ధంతి వేడుకలకు జగన్ కన్వీనర్

**రవీంద్రభారతిలో నేడు 131వ వర్ధంతి కార్యక్రమం..**

**బాధ్యత అప్పగించడంపై రజక అభివృద్ధి సంస్థకు కృతజ్ఞతలు**



**ఆమనగల్లు, సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హైదరాబాద్ రవీంద్రభారతిలో శనివారం నిర్వహించనున్న వీరవనిత చాకలి ఐలమ్మ 131వ వర్ధంతి కార్యక్రమానికి ఆమనగల్లు మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ నాగిళ్ల జగన్ కన్వీనర్‌గా శుక్రవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. ఐలమ్మ వర్ధంతి కార్యక్రమానికి కన్వీనర్‌గా తనకు బాధ్యతలు అప్పగించిన రజక అభివృద్ధి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. రజక సమాజం ఆత్మగౌరవం, హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆమె ధైర్యం, తెగువ, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు రజక సమాజం ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జగన్ కోరారు.

# పేదింటి నిర్మాణానికి ఉప్పుల ట్రస్ట్ అండ

**ఇంటి నిర్మాణ సామగ్రి అందజేత.. సేవలు అభినందనీయం : వస్పుల సాయిలు**



**ఆమనగల్లు, సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ఉప్పుల చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని 14వ వార్డు కాంటెస్టెడ్ కౌన్సిలర్ వస్పుల సాయిలు అన్నారు. శుక్రవారం ఆమనగల్లు మున్సిపాలిటీ 14వ వార్డు ప్రేమ్‌కాలనీకి చెందిన వస్పుల రమేష్ ఇంటి నిర్మాణానికి అవసరమైన సామగ్రిని ఉప్పుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వస్పుల సాయిలు మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారం చేసేందుకు ట్రస్ట్ అందిస్తున్న సహాయం ఎంతో విలువైనదన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలను గుర్తించి అవసరమైన సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. వస్పుల రమేష్ ఇంటి నిర్మాణానికి చేయూత అందించిన ఉప్పుల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వస్పుల శివ, చేరన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# భయ్యాన్నగూడలో ఘనంగా గణేష్ ఉత్సవాలు

**రూ.61 వేలుకు లడ్డూ దక్కించుకున్న బొమ్మలపల్లి దంపతులు**



**బోడుప్పల్, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భయ్యాన్నగూడలో ఆజాద్ యువసేన అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గణనాథుడి లడ్డూ వేలం పాట ఉత్సాహంగా సాగింది. చివరకు బొమ్మలపల్లి నిరంజన్--మహేష్--మౌనిక యాదవ్ దంపతులు రూ.61 వేలుకు లడ్డూను దక్కించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ గుర్రాల రామ వెంకటేష్‌యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నతనంలో బాల్య స్నేహితులతో కలిసి భయ్యాన్నగూడ బస్తీలో తొలిసారిగా చిన్న వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. అప్పటి నుంచి నేటి వరకు ప్రతి సంవత్సరం యువత, పిల్లలు గణేష్ ఉత్సవాలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ముద్దం రాంచందర్, తోట కృష్ణ, పొడిశెట్టి శివ, రాసాల శ్రీనివాస్‌యాదవ్, మధు యాదవ్, ఆవుల బాలరాజ్‌యాదవ్, బాను, అచ్యుత్, ఆజాద్ యువసేన కమిటీ సభ్యులు, బస్తీవాసులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్‌ఎస్‌లో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



**అమ్రాబాద్, సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** అమ్రాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సి డబ్ల్యూ పి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం ప్రశంసనీయమని, తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారని తెలిపారు. నల్లమల ప్రాంత విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని సూచించారు. ఈ పాఠశాల నుండి అనేకమంది పూర్వ విద్యార్థులు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారని, మీరు కూడా అలాంటి స్థాయికి ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేరుశనగ విత్తనాల రాయితీని రైతులు వినియోగించుకోవాలి



**అమ్రాబాద్, సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** రైతులు ప్రభుత్వ రాయితీ వేరుశనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సూచించారు. అమ్రాబాద్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ (ఎఫ్‌పిఓ) ఆధ్వర్యంలో విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అర్హులైన రైతులకు మాత్రమే సబ్సిడీ విత్తనాలు అందేలా చూడాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ దుర్వినియోగం చేయరాదని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు ఎఫ్‌పిఓలో సభ్యత్వం తీసుకుని సంస్థను బలోపేతం చేయాలని, ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించడం, వ్యవసాయ ఇన్‌పుట్స్ అందుబాటులోకి తేవడం వంటి కార్యక్రమాల ద్వారా రైతులకు మరింత ఉపయోగకరంగా ఉండేలా కృషి చేయాలని సూచించారు. ఎఫ్‌పిఓ నిర్వాహకులు ఇప్పటివరకు రైతులకు అందించిన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యాపార కార్యకలాపాల వివరాలను వెల్లడించారు. ప్రస్తుతం గ్రామాల వారీగా వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్ రెడ్డి, ఎఫ్‌పిఓ చైర్మన్ యాదగిరి, సీఈఓ రాజు, డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన చింతల

**భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచన**



**హైదరాబాద్, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గణేశ్ నిమజ్జనోత్సవాలను పురస్కరించుకుని హిమాయత్‌నగర్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన నిమజ్జన స్వాగత కార్యక్రమాలను ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత చింతల రామచంద్రారెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జనానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించారు. భక్తుల సౌకర్యం, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, వైద్య సదుపాయాలపై నిర్వాహకులు, స్థానిక నాయకులతో చర్చించారు. నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు.

# గణనాథుడి మహా అన్నప్రసాదంలో పాల్గొన్న తహసీల్దార్, ఎస్సై

**భక్తులతో కిక్కిరిసిన శ్రీరామ్‌నగర్**



**డిండి, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** డిండి మండల కేంద్రంలోని శ్రీరామ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్‌గౌడ్, ఎస్సై సీహెచ్.బాలకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి మహిళలు, యువకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకుని మహా అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.

# కీసర రామలింగేశ్వర కాలనీలో ఘనంగా గణేష్ ఉత్సవాలు

**రూ.75 వేలకు లడ్డూ దక్కించుకున్న వంగ శ్రీనివాస్‌రెడ్డి : లావణ్య దంపతులు**

**కీసర, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కీసర రామలింగేశ్వర (వికలాంగుల) కాలనీలో యువసేన గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాథుడి లడ్డూ వేలం పాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేలం పాటలో అసోసియేషన్ కార్యదర్శి వంగ శ్రీనివాస్‌రెడ్డి--లావణ్య దంపతులు రూ.75 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు దుంబాల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేష్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ మంచాల కిరణ్, జ్యోతి ప్రవీణ్‌కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ పుట్ట శ్రీనివాస్‌గౌడ్, తాండూరి భిక్షపతిగౌడ్, శ్యామ్, చంద్రయ్య, నారాయణ, అనిల్, రామరాజు, దత్తు, టైగర్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



# కొండ్రపోల్‌లో ఘనంగా మహా అన్నదానం



**దామరచర్ల, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామపంచాయతీ పరిధిలోని యాదవ్‌నగర్‌లో సర్పంచ్ పగడి రాధా రామలింగయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యాదవ్‌నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. కార్యక్రమంలో దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొర్ర నాగునాయక్, మాజీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు అంజిరెడ్డి, బంటు కిరణ్, రవితేజ నాయక్, గాలం వెంకన్నయాదవ్, మోహన్‌నాయక్, లావూరి సురేష్, దోరపల్లి వంశీ, సతీష్‌యాదవ్, పరంగి సురేష్, గోవింద్‌రెడ్డి, కిషన్‌నాయక్, అశోక్‌నాయక్, బీఎల్‌ఆర్ బ్రదర్స్, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులు అంటే అంత చులకనా?

**మండల సభలో అధికారుల తీరుపై సర్పంచుల ఆగ్రహం**



**ఎలిగేడు, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అధికారులు సర్పంచులకు కనీస గౌరవం ఇవ్వడం లేదంటూ పలువురు సర్పంచులు మండల సర్వసభ్య సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలిగేడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్‌రావు అధ్యక్షతన శుక్రవారం మండల సభ నిర్వహించారు. సుల్తానాపూర్ గ్రామంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వీధిదీపాలు వెలిగించడంతో పాటు గ్రామంలోని విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు కోరినా కిందిస్థాయి సిబ్బంది స్పందించడం లేదని సర్పంచ్ కవ్వంపల్లి బాపయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్‌గా ఉన్నా కనీస గౌరవం ఇవ్వడం లేదని విద్యుత్ అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నర్సాపూర్‌లో త్రీఫేజ్ విద్యుత్ సరఫరా సమయాన్ని మార్చాలని సర్పంచ్ వెంకటేష్‌గౌడ్ కోరారు. నూతన విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి రూ.4.44 కోట్ల నిధులు మంజూరయ్యాయని, స్థల గుర్తింపు పూర్తయిందని విద్యుత్ ఏఈ సంపత్‌కుమార్ తెలిపారు. నూతన రేషన్‌కార్డులు పొందిన కొందరికి మీటర్లు ఉన్నప్పటికీ ఉచిత విద్యుత్ అందడం లేదని సర్పంచ్ కొమురయ్య సభ దృష్టికి తీసుకురాగా.. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులకు పథకం వర్తిస్తుందని ఏఈ తెలిపారు. ఎలిగేడులో విద్యుత్ తీగలు చెట్ల కొమ్మలకు తగలడంతో సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని సర్పంచ్ కప్పల ప్రవీణ్ తెలిపారు. లూజు వైర్ల సమస్యను పరిష్కరించాలని కోరగా.. చర్యలు తీసుకుంటామని ఏఈ హామీ ఇచ్చారు. గ్రామానికి అధికారులు వచ్చినప్పుడు సర్పంచులకు సమాచారం ఇవ్వడంతో పాటు తగిన గౌరవం ఇవ్వాలని ప్రవీణ్ కోరారు. సర్పంచుల అభ్యంతరాలపై మండల ప్రత్యేక అధికారి, జిల్లా మత్స్యశాఖ అధికారి నరేష్‌కుమార్ నాయుడు స్పందించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర గౌరవంతో సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మొదటి విడతలో యూనిఫాంలు అందించామని, రెండో విడతలోనూ అందజేస్తామని అధికారులు తెలిపారు. అర్హులైన ఎస్సీ, బీసీ విద్యార్థులకు ఉపకార వేతనాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. 66 మంది విద్యార్థులకు రవాణా ఖర్చుల కోసం ప్రతిపాదనలు పంపాలని సూచించారు. పాఠశాల స్థాయి క్రీడలను నామమాత్రంగా కాకుండా ఘనంగా నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలలను అధికారులు తరచూ సందర్శించి తనిఖీలు చేయాలని సర్పంచ్ ప్రవీణ్ కోరారు. దీనిపై ఎంఈఓ నరేంద్రాచారి స్పందిస్తూ.. క్రీడా కార్యక్రమాలను మెరుగ్గా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ర్యాకలదేవుపల్లి స్మశానవాటికకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని సర్పంచ్ రమాదేవి--సంపత్ కోరారు. సమావేశంలో తహసీల్దార్ యాకన్న, ఎంపీడీవో భాస్కరరావు, ఏవో ఉమాపతి, ఉద్యానవన అధికారి మహేష్, ఏపీఎం గీత, వైద్యాధికారి నిస్సీ క్రిస్టీనా, విద్యుత్ ఏఈ సంపత్‌కుమార్, ఎస్సై మధుకర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గంగమ్మ చెంతకు 2బీహెచ్‌కే గణనాథుడు

**ఘనంగా నిమజ్జనం.. చిన్నారుల ఆటల పోటీలు, లడ్డూ వేలం**



**బోడుప్పల్, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బోడుప్పల్ రాజీవ్‌నగర్ కాలనీలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం గణనాథుడిని నిమజ్జనం కోసం ఎదులాబాద్ గ్రామానికి తరలించారు. నిమజ్జనానికి ముందు చిన్నారుల కోసం ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వహించిన లడ్డూ వేలంలో డబుల్ బెడ్‌రూం నివాసితులు నూనె బాలమణి--రమేష్ దంపతులు రూ.26 వేలుకు గణనాథుడి లడ్డూను దక్కించుకున్నారు. మరో లడ్డూను లాటరీ పద్ధతిలో డ్రా తీయగా గుజ్జా యశ్వంత్ విజేతగా నిలిచారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలు, కమిటీ సభ్యులు, ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న వారిని నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. నిమజ్జన ఊరేగింపులో మహిళలు, చిన్నారులు, కమిటీ సభ్యులు ఆటపాటలతో సందడి చేశారు. గణనాథుడి కృపతో నవరాత్రుల్లో పూజలు, అన్నదానం, కుంకుమార్చన కార్యక్రమాలను కలిసికట్టుగా నిర్వహించామని కమిటీ సభ్యులు తెలిపారు. వచ్చే ఏడాది మరింత ఉత్సాహంతో ఉత్సవాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజీవ్‌నగర్ కాలనీ వాసులు, డబుల్ బెడ్‌రూం సంఘం కమిటీ సభ్యులు, కుటుంబ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి 14 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలి

**ఎండుతున్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి: పాలడుగు నాగార్జున**



**నల్లగొండ, సెప్టెంబరు 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎండుతున్న పంటలను కాపాడేందుకు వ్యవసాయానికి రోజుకు కనీసం 14 గంటలపాటు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. చందనపల్లి విద్యుత్ ఉపకేంద్రం ఎదుట రైతులతో కలిసి నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ఒకవైపు ఎల్‌నినో ప్రభావం, మరోవైపు విద్యుత్ సరఫరాలో అంతరాయాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నాగార్జున అన్నారు. రోజుకు 7 నుంచి 9 గంటలు మాత్రమే విద్యుత్ అందుతున్న పరిస్థితుల్లో పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. విద్యుత్ హెచ్చుతగ్గులు, అంతరాయాల కారణంగా మోటార్లు కాలిపోతున్నాయని పేర్కొన్నారు. చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో నీటిని ముందుగానే అందుబాటులో ఉంచి ఉంటే రైతులకు ప్రస్తుత ఇబ్బందులు వచ్చేవి కాదన్నారు. క్రాప్ హాలిడే ప్రకటించడం పరిష్కారం కాదని, పంటల సాగుకు అవసరమైన నీరు, విద్యుత్ అందించి వ్యవసాయాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కాలిపోయిన, ఎండిపోయిన పంటలను క్షేత్రస్థాయిలో సర్వే చేసి నష్టపరిహారం అందించాలని, సాగునీటి ప్రాజెక్టుల నుంచి అవసరమైన సమయంలో నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, విద్యుత్ అంతరాయాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రత్యేక పరిహారం అందించాలని కోరారు. రైతుల రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే మరిన్ని ఆందోళనలు చేపడతామని నాగార్జున హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కమిటీ సభ్యులు కొల్లు రవీందర్, గ్రామ కార్యదర్శి గంగుల యాదయ్య, మాజీ ఎంపీటీసీ రూపాని లింగయ్య, నాయకులు పాలడుగు వెంకన్న, పాలడుగు ఎల్లయ్య, పాలడుగు సైదులు, కొండదల రాములు, చందనపల్లి శంకర్, కొంచెం శీను, పాలడుగు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# దీనదయాళ్ ఉపాధ్యాయకు బీజేపీ నేతల ఘన నివాళి



**మాడుగుల, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు నల్లకాసుల పెద్దయ్యయాదవ్ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 110వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ, స్వదేశీ, వికేంద్రీకరణ, సాంస్కృతిక జాతీయవాదం వంటి సిద్ధాంతాలను వివరించారు. సమాజంలోని అట్టడుగు వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించాలనే ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. దీనదయాళ్ ఉపాధ్యాయ ఆశయాల స్ఫూర్తితో ప్రజా సేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు ఎర్కలి కాటంగౌడ్, ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీనివాస్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు బెల్లంకొండ కృష్ణ, ఎం.ఎ.పర్వతాలు, ఎం.ఎ.కృష్ణ, సామాజిక మాధ్యమాల కన్వీనర్ ఇర్వంటి శివాచారి, పార్టీ అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండ

**ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్ అందజేత**



**తలకొండపల్లి, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్జాల్ గ్రామానికి చెందిన ఆయిల్ విజయ కుటుంబానికి ఇంటి నిర్మాణంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. ఇంటి ముగింపు పనులకు అవసరమైన సిమెంట్‌ను రాష్ట్ర నాయకుడు, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అందజేశారు. ఈ సందర్భంగా విజయ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ వానరాసి రాములమ్మ, వానరాసి వెంకటేష్, ఉపసర్పంచ్ శివ విజయలక్ష్మి, విజయ్‌కుమార్, వార్డు సభ్యులు వట్టేల శేఖర్, దుళ్ల శ్రీశైలం, దుబ్బ గణేష్, చీపిరి రమేష్, కటికెల తిరుపతయ్య, లక్ష్మయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన నక్షత్ర తాబేలు స్వాధీనం

**అటవీ ప్రాంతంలో సురక్షితంగా విడుదల చేసిన అధికారులు**



**కోమురం భీమ్ ఆసిఫాబాద్, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కాగజ్‌నగర్ అటవీశాఖ పరిధిలో అరుదైన నక్షత్ర తాబేలు కనిపించింది. ఇస్గాం మూడో నంబర్ ప్రాంతంలోని మనీష్ నివాసంలో నక్షత్ర తాబేలు ఉన్నట్లు సమాచారం అందడంతో అటవీశాఖ అధికారులు అక్కడికి చేరుకుని దానిని సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. కాగజ్‌నగర్ రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు వేంపల్లి శిక్షణ అధికారి శశిధర్‌బాబు, ఇస్గాం బీట్ అధికారులు ఎం.వాణి, దేవ్‌సింగ్ తాబేలును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అటవీశాఖ నిబంధనల ప్రకారం ఇస్గాం పరిధిలోని సురక్షిత అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు. అరుదైన వన్యప్రాణుల సంరక్షణకు ప్రజలు సహకరించాలని అటవీశాఖ అధికారులు సూచించారు.

# వ్యభిచార కార్యకలాపాలపై పోలీసుల దాడులు

**ఐదుగురు నిర్వాహకులు, ముగ్గురు కస్టమర్లపై కేసులు**



**హుస్నాబాద్, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ ఎస్ఐ పి. లక్ష్మారెడ్డి, అక్కన్నపేట ఎస్ఐ సీహెచ్. ప్రశాంత్ సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వ్యభిచార కార్యకలాపాలతో సంబంధం ఉన్నట్లు గుర్తించిన కంసాని ఐశ్వర్య, కంసాని శ్రీధర్, కంసాని రమేష్, కంసాని సుజాతతో పాటు మరో వ్యక్తిపై, అలాగే ముగ్గురు కస్టమర్లపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అనైతిక రవాణా నిరోధక చట్టం–1956లోని సంబంధిత నిబంధనల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు. వ్యభిచార గృహాల నిర్వహణ, వ్యక్తులను వ్యభిచారంలోకి ప్రలోభపెట్టడం లేదా తీసుకురావడం వంటి చర్యలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. నిబంధనలకు లోబడి కస్టమర్లపై కూడా కేసులు నమోదు చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

# మద్యం దుకాణాలకు నోటిఫికేషన్

**నంద్యాల జిల్లాలో 27 దుకాణాలు.. నందికొట్కూరు పరిధిలో మూడు**



**నందికొట్కూరు, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆంధ్రప్రదేశ్ నూతన మద్యం విధానం 2026--27లో భాగంగా నంద్యాల జిల్లాలో 27 మద్యం దుకాణాల ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో 26 సాధారణ కేటగిరీ దుకాణాలు, ఒక గీత కార్మికుల రిజర్వు దుకాణం ఉన్నాయి. నందికొట్కూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మూడు దుకాణాలు ఉన్నట్లు ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు తెలిపారు. ఈ మూడు దుకాణాలకు సెప్టెంబరు 24 నుంచి అక్టోబరు 1 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. ప్రతి దరఖాస్తుకు రూ.1,000 ప్రాసెసింగ్ రుసుముతో పాటు రూ.3 లక్షల వాపసు కాని డీడీ లేదా చలాన్ ద్వారా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అక్టోబరు 5న నంద్యాల కలెక్టర్ కార్యాలయంలోని వీసీ హాల్‌లో కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిలో దుకాణాల ఎంపిక నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. నూతన మద్యం విధానం 2027 సెప్టెంబరు 30 వరకు అమల్లో ఉంటుందని తెలిపారు. నిబంధనలకు లోబడి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో ప్రశాంతంగా వినాయక నిమజ్జనం

**పటిష్ట బందోబస్తు.. మున్సిపల్, హిందూ ఉత్సవ సమితి సమన్వయంతో ఏర్పాట్లు**



**సిరిసిల్ల, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సిరిసిల్ల పట్టణంలో శుక్రవారం నిర్వహించిన వినాయక నిమజ్జన కార్యక్రమం పటిష్ట బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిసింది. పోలీసు, మున్సిపల్ అధికారులు, హిందూ ఉత్సవ సమితి సమన్వయంతో నిమజ్జన ఏర్పాట్లు చేపట్టారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో భారీ క్రేన్లు, జేసీబీలు అందుబాటులో ఉంచడంతోపాటు భక్తుల రద్దీని నియంత్రించేందుకు బారికేడ్లు, వెలుగులు, తాత్కాలిక రహదారులు ఏర్పాటు చేశారు. భారీ విగ్రహాలను క్రేన్ల సహాయంతో సురక్షితంగా గంగమ్మలో నిమజ్జనం చేశారు. నిమజ్జన ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి బందోబస్తు నిర్వహించారు. ట్రాక్టర్లపై తరలివచ్చిన విగ్రహాలకు ముందు, వెనుక పోలీసు సిబ్బందితో భద్రత కల్పిస్తూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. చిన్నారులు, మహిళలతో కలిసి భక్తులు వినాయక విగ్రహాలను ఊరేగింపుగా నిమజ్జన కేంద్రానికి తరలించారు. హిందూ ఉత్సవ సమితి సభ్యులు మండపాల వారీగా విగ్రహాలను వరుస క్రమంలో నిమజ్జనానికి పంపిస్తూ మున్సిపల్ సిబ్బంది, క్రేన్ నిర్వాహకులకు సహకరించారు. దీంతో అర్ధరాత్రి వరకు నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింది. అధికారుల ముందస్తు ప్రణాళిక, సమన్వయంతో నిమజ్జనం ప్రశాంతంగా సాగడంపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# బీసీ గురుకుల పాఠశాలలో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలి: సబ్ కలెక్టర్ కరోలిన్**



**దేవరకొండ, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దేవరకొండ మండలం కొండభీమనపల్లి పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలను దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలోని తరగతి గదులు, వంటగది, భోజనశాల, వసతి గృహాలను పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అమలు చేస్తున్న విద్యా విధానం తదితర అంశాలను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. రోజువారీ భోజన మెనూను పరిశీలించడంతోపాటు వంటగదిలో పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ ఉంచిన సరుకులను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని, పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని సిబ్బందిని ఆదేశించారు. పాఠశాలలో మంచినీరు, మరుగుదొడ్లు, గ్రంథాలయం, ప్రయోగశాల, ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. ఏవైనా లోపాలు ఉంటే వెంటనే పరిష్కరించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి చదువులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి లక్ష్యాలను సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాణకచర్లలో గ్రామసభ

**పారిశుద్ధ్యం, గ్రామాభివృద్ధిపై చర్చ**



**పాములపాడు, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పాములపాడు మండలం బాణకచర్ల గ్రామపంచాయతీలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఐవీఆర్ఎస్ కాల్స్, బిన్‌బ్యాగ్ విధానం, స్వచ్ఛ రథం తదితర అంశాలపై చర్చించారు. గ్రామంలోని వివిధ శాఖల సిబ్బంది, అధికారులు, గ్రామస్తులు పాల్గొని స్థానిక సమస్యలు, పారిశుద్ధ్య నిర్వహణ, గ్రామాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.

# ఏకాత్మతా మానవతావాది దీనదయాళ్ ఉపాధ్యాయకు ఘన నివాళి

**అంత్యోదయ భావనతో సమాజానికి స్ఫూర్తినిచ్చారు**
**బీజేపీ మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి**



**కందుకూరు, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి అంత్యోదయ భావనతో కృషి చేసిన పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని కందుకూరు మండల బీజేపీ అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి అన్నారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 1916 సెప్టెంబరు 25న ఉత్తరప్రదేశ్‌లోని మథుర జిల్లాలో జన్మించిన దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చివరి వ్యక్తికి కూడా అభివృద్ధి ఫలాలు అందాలనే అంత్యోదయ భావనతో కూడిన ఏకాత్మతా మానవతావాద సిద్ధాంతాన్ని ప్రతిపాదించారని అంజిరెడ్డి తెలిపారు. భారతీయ జనసంఘ్‌లో కీలక నేతగా, అధ్యక్షుడిగా సేవలందించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాసన్నగారి వెంకట్‌రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షుడు సురసాని భూమిరెడ్డి, ఇంద్రకంటి రవీందర్, కందడి శ్రీరాములు, సామాల దయాకర్‌రెడ్డి, ఢిల్లీ నరసింహ, రేవంత్, చంద్రశేఖర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# మక్కా యాత్రకు వెళ్లడం అదృష్టంగా భావించాలి

**యాత్రికులకు అక్సా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం**



**కల్వకుర్తి, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పవిత్ర మక్కా యాత్రకు వెళ్లే అవకాశం లభించడం ప్రతి ముస్లింకు అదృష్టంగా భావించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మొహమ్మద్ మక్బూల్ అన్నారు. ఈ నెల 27న కల్వకుర్తి నుంచి మక్కా యాత్రకు వెళ్తున్న కాంగ్రెస్ యువ నాయకుడు మొహమ్మద్ సోఫీ, ఆయన తండ్రి, సోదరులను శుక్రవారం అక్సా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి మొహమ్మద్ మక్బూల్‌తో పాటు జర్నలిస్టు యూనియన్ కల్వకుర్తి మండల అధ్యక్షుడు మొహమ్మద్ జహీర్ హాజరై యాత్రికులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మక్బూల్ మాట్లాడుతూ అల్లాహ్ దయ వల్లే పవిత్ర మక్కా యాత్రకు వెళ్లే భాగ్యం కలుగుతుందని అన్నారు. ప్రతి ముస్లిం జీవితంలో ఒక్కసారైనా మక్కాను దర్శించుకోవాలని ఆకాంక్షించారు. యాత్రను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా పూర్తి చేసుకోవాలని యాత్రికులకు సూచించారు. కార్యక్రమంలో అక్సా మస్జిద్ కమిటీ సభ్యులు సమద్, సాధిక్, వహీద్, జమీల్, ఇమ్రాన్, మాసూమ్, జిలాని, ఇంతియాజ్, రవూఫ్, అలీం, మతగురువులు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యోదయ సిద్ధాంతం నేటికీ మార్గదర్శకం

**దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు బీజేపీ నేతల ఘన నివాళి**



**కల్వకుర్తి, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సమాజంలోని అట్టడుగు వర్గాలకు కూడా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలనే అంత్యోదయ భావనను పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రపంచానికి పరిచయం చేశారని బీజేపీ నాయకులు అన్నారు. ఆయన జయంతి సందర్భంగా కల్వకుర్తి మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఏకాత్మతా మానవతావాద సిద్ధాంతాన్ని ప్రతిపాదించి సమాజంలోని ప్రతి వ్యక్తి సమగ్ర అభివృద్ధిని ఆకాంక్షించారని తెలిపారు. శరీరం, మనస్సు, బుద్ధి, ఆత్మల సమగ్ర వికాసమే మానవ జీవిత లక్ష్యమని ఆయన పేర్కొన్నారని చెప్పారు. గ్రామీణాభివృద్ధికి వికేంద్రీకరణ, స్వావలంబన కీలకమని ఆయన భావించారని వివరించారు. 1952లో భారతీయ జనసంఘ్‌లో చేరిన దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, అనంతరం అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. 'పంచజన్య', 'స్వదేశ్' పత్రికలకు సంపాదకుడిగా పనిచేశారని, పలు పుస్తకాలు, రచనలు చేశారని పేర్కొన్నారు. 1968 ఫిబ్రవరి 11న ఆయన అకాల మరణం చెందారని గుర్తుచేశారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా దేశ అభివృద్ధి సాగాలని, స్వావలంబన సాధించాలనే భావనను దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ముందుకు తీసుకువచ్చారని బీజేపీ నాయకులు తెలిపారు. ఆయన సిద్ధాంతాలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అజిలాపూర్‌లో సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి పర్యటన

**హనుమాన్ ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని హామీ**



**వెల్దండ, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మండలంలోని అజిలాపూర్ గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, ట్రస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి శుక్రవారం పర్యటించారు. గ్రామస్తుల కోరిక మేరకు హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి, ఆలయ అభివృద్ధికి సంబంధించిన వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. దేవాలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల అవసరాలు, సమస్యలు, కోరికలను పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందిస్తూ అజిలాపూర్ గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సల్వాది అంజయ్య, మాజీ సర్పంచ్ సల్వాది జంగయ్య, వార్డు సభ్యులు కేశమోని నిర్మల, సైదులు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు పల్స మల్లయ్య, గ్రామ సీనియర్ నాయకులు కేశమోని శ్రీను, ఆనందం, సత్తయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల గ్రంథాలయానికి పుస్తకాల అందజేత

**విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటుగా మార్చుకోవాలి**



**కల్వకుర్తి, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయానికి ప్రజాకవి, భక్తకవి, రచయిత కర్నాటి రఘురాములుగౌడ్ రచించిన 'శ్రీ వేంకటేశ్వర స్తుతి' పుస్తకాలను శుక్రవారం అందజేశారు. ఈ పుస్తకంలో ఆధ్యాత్మికత, సన్మార్గం, పరోపకారం, విద్య ప్రాధాన్యం, యోగ, ఉత్తమ సంస్కారం, కర్మఫలాలు తదితర అంశాలను పొందుపరిచినట్లు తెలిపారు. రచయిత ఇప్పటివరకు 34 పుస్తకాలను ముద్రించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు అంతర్జాల వ్యామోహంలో ఎక్కువ సమయం గడుపుతున్నారని, దానిని తగ్గించుకుని ప్రతిరోజూ పుస్తక పఠనాన్ని అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. పుస్తకాలను విద్యార్థులు చదివినప్పుడే వాటి ముద్రణకు సార్థకత చేకూరుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌గౌడ్, డా. రాజు, జగదీశ్వర్‌రెడ్డి, ఐక్యూఏసీ సమన్వయకర్త డా. శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జూపాడుబంగ్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహణ.. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య**





**నందికొట్కూరు, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆధ్వర్యంలో జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలోని ఫంక్షన్‌హాల్‌లో 'వన్ మంత్--ఫోర్ విజిట్' కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికను శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు, వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ తక్షణ ఆదేశాలు జారీ చేశారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

# గోమాత సేవే మహోన్నత ధర్మం

## గోమాతకు జాతీయ స్థాయిలో గుర్తింపు కల్పించాలి





**నందికొట్కూరు, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భారతీయ సనాతన ధర్మంలో గోమాతకు విశిష్టమైన, పవిత్రమైన స్థానం ఉందని, గోమాతను సంరక్షించడం ప్రతి ఒక్కరి ధార్మిక బాధ్యతగా భావించాలని వక్తలు పేర్కొన్నారు. నందికొట్కూరు పట్టణంలో సామాజిక కార్యకర్త గుజ్జుల గౌరీశ్వర నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం గోమాత సంరక్షణ, జాతీయ స్థాయిలో గుర్తింపు, తెలుగు రాష్ట్రాల్లో గోమాతను రాజమాతగా గుర్తించడం తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. కర్నూలు గోమాత సంరక్షణ సమితి నాయకుడు సఫారే గోవిందరాజులు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భారతీయ సంస్కృతి, సనాతన సంప్రదాయాలు, వ్యవసాయ ఆధారిత జీవన విధానంలో గోమాతకు ఉన్న ప్రాధాన్యాన్ని వివరించారు. గోమాతను కేవలం పశువుగా కాకుండా భారతీయ ఆధ్యాత్మిక జీవన విధానంలో పవిత్రతకు ప్రతీకగా భావిస్తారని తెలిపారు. గోమాత సంరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల్లో గోవుల సంరక్షణపై అవగాహన కల్పించడంతోపాటు గోశాలలు, గోసంరక్షణ సంస్థలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి అవసరమైన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పశుసంపద పరిరక్షణతో రైతులు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. గోమాత సేవ, గోసంరక్షణ కార్యక్రమాల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో భాగస్వాములు కావాలని, గోమాత పట్ల కరుణ, సేవాభావం, బాధ్యతను పెంపొందించుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ఉద్యోగులు మాలే రాజేష్, రవి, యశ్వంత్, పార్థసారథి, విశ్వనాథం, శేషయ్య, బచ్చు శ్రీనివాసులు, హరికృష్ణ, మధుమోహన్ చౌదరి, ప్రముఖ కళాకారుడు తిరుమల, నందికొట్కూరు--మిడుతూరు రోడ్డులోని గోసంరక్షణశాల నిర్వాహకుడు అల్వాల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్‌పై భక్తుల ఫిర్యాదు





## రూ.50 లక్షలు మోసం చేశారని ఆరోపణ

## సమగ్ర విచారణకు బాధితుల విజ్ఞప్తి

**నందికొట్కూరు, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం కరివేన గ్రామంలోని దైవస్వరూప చర్చి పాస్టర్ దాసరి సామెల్‌పై పలువురు క్రైస్తవ భక్తులు ఫిర్యాదు చేశారు. వివిధ సందర్భాల్లో చర్చికి వచ్చే భక్తుల నుంచి సుమారు రూ.50 లక్షల వరకు అప్పుగా తీసుకుని తిరిగి చెల్లించలేదని వారు ఆరోపించారు. అంతేకాకుండా కొందరి నుంచి బంగారం తీసుకున్నారని, భూములకు సంబంధించిన లావాదేవీల్లోనూ తమకు నష్టం కలిగించారని బాధితులు ఆరోపించారు. పాస్టర్‌గా కొనసాగుతూనే టేకు వ్యాపారం నిర్వహిస్తున్నారని, తమ డబ్బులు, ఆస్తుల గురించి ప్రశ్నించినప్పుడు బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీకి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా ఫిర్యాదు చేసినప్పటికీ న్యాయం జరగలేదని బాధితులు తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం జూపాడుబంగ్లా మండలంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాను కలిసి తమ సమస్యలను వివరించారు. ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చి న్యాయం చేయాలని కోరారు. బాధితుల ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్ సంబంధిత పోలీసు అధికారులతో విచారణ జరిపి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు వారు తెలిపారు. అయితే బాధితులు చేసిన ఆరోపణలు ప్రస్తుతం నిర్ధారణ కాలేదు. ఆరోపణలపై సంబంధిత అధికారులు చేపట్టే విచారణలో వాస్తవాలు తేలాల్సి ఉంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి వాదనను కూడా పరిగణనలోకి తీసుకుని నిష్పక్షపాతంగా విచారణ జరపాల్సి ఉంది.

# నేర దర్యాప్తులో సాంకేతికతకు పెద్దపీట

## శాస్త్రీయ ఆధారాలతో నేరస్తులకు శిక్షలు తప్పవు : ఎస్పీ విక్రాంత్ పాటిల్





**కర్నూలు, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నేర దర్యాప్తును మరింత పటిష్టం చేసి, నేరస్తులకు త్వరితగతిన శిక్షలు పడేలా శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలను విస్తృతంగా వినియోగించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ అన్నారు. అత్యాధునిక పరికరాలతో కూడిన మొబైల్ ఫోరెన్సిక్ ప్రయోగశాల వాహనాన్ని శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయ పరేడ్ మైదానంలో పూజా కార్యక్రమాల అనంతరం జెండా ఊపి ప్రారంభించారు. కేసుల్లో శిక్షల శాతం పెంచేందుకు శాస్త్రీయ ఆధారాలు కీలకమని ఎస్పీ పేర్కొన్నారు. నేరస్థలాలకు నేరుగా చేరుకునే ఈ వాహనం ద్వారా వేలిముద్రలు, డీఎన్ఏ నమూనాలు, రక్తపు మరకలు తదితర కీలక ఆధారాలను అక్కడికక్కడే శాస్త్రీయ పద్ధతుల్లో సేకరించవచ్చన్నారు. కంటికి కనిపించని రక్తపు మరకలను గుర్తించే ప్రత్యేక దీపాలు, డీఎన్ఏ నమూనాల సేకరణ పరికరాలు తదితర ఆధునిక సదుపాయాలు వాహనంలో ఉన్నాయని తెలిపారు. ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాల్లో మార్పులు వచ్చినా, ఘటనా స్థలంలో శాస్త్రీయంగా సేకరించిన ఫోరెన్సిక్ ఆధారాలు దర్యాప్తులో కీలకంగా నిలుస్తాయని ఎస్పీ వివరించారు. మౌఖిక, పరిస్థితుల ఆధారాలతో పాటు శాస్త్రీయ ఆధారాలకు కూడా న్యాయస్థానాల్లో ప్రాధాన్యం ఉంటుందన్నారు. ముఖ్యమైన నేరస్థలాలకు మొబైల్ ఫోరెన్సిక్ వాహనం చేరుకుని ఆధారాలను వెంటనే సేకరించడం ద్వారా దర్యాప్తు వేగం, నాణ్యత పెరుగుతుందని తెలిపారు. ఫోరెన్సిక్ సేవలను నిరంతరం సమర్థవంతంగా అందించేందుకు అర్హత కలిగిన శాస్త్రీయ సిబ్బంది నియామక ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని ఎస్పీ వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, డీఎస్పీలు, ఎఫ్ఎస్ఎల్, వేలిముద్రలు, జిల్లా నేర రికార్డుల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే రాయలసీమ అభివృద్ధికి పునాది

## రాయలసీమ రైజింగ్'తో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊతం

## ఉద్యాన, వ్యవసాయ రంగాల అభివృద్ధితో రైతుల ఆదాయం పెంపు : కలెక్టర్ జి. రాజకుమారి





**జూపాడుబంగ్లా, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రైతుల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా వ్యవసాయ, ఉద్యాన, నీటిపారుదల రంగాలను సమన్వయంతో అభివృద్ధి చేయాలని నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. రాయలసీమను ప్రపంచ ఉద్యాన పంటల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేపడుతున్న 'రాయలసీమ రైజింగ్' కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. శుక్రవారం జూపాడుబంగ్లాలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం నందికొట్కూరు ప్రాంత అభివృద్ధికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికను ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు కలెక్టర్ అందజేశారు. రాయలసీమలోని ఎనిమిది జిల్లాల్లో వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేలా సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఉద్యాన పంటలను అంతర్జాతీయ మార్కెట్లకు అనుసంధానం చేసి రైతులకు మెరుగైన ధరలు, మార్కెటింగ్ అవకాశాలు కల్పించడమే 'రాయలసీమ రైజింగ్' ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నంద్యాల జిల్లాలో ప్రస్తుతం సుమారు 40 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగవుతున్నాయని, భవిష్యత్తులో సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాను 15 క్లస్టర్లుగా విభజించి మూడు దశల్లో ఉద్యాన రంగ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు వెల్లడించారు. తక్కువ ఆదాయం ఉన్న మండలాల్లో అధిక ఆదాయం వచ్చే ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. రైతుల అనుభవాలు, వినూత్న సాగు విధానాలను ఇతర రైతులకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. తలసరి ఆదాయం తక్కువగా ఉన్న మండలాలను గుర్తించి ఆయా ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉద్యాన రంగం అభివృద్ధి చెందితే రైతుల ఆదాయం పెరగడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు, అనుబంధ వ్యాపారాలు పెరుగుతాయని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు, రైతులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరుతాయని అన్నారు. నందికొట్కూరు ప్రాజెక్టు సమగ్ర ప్రాజెక్టు నివేదిక పూర్తయిందని, తదుపరి ప్రక్రియను పూర్తి చేసి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల లక్ష్యంగా 'ప్రపంచ ఉద్యాన పంటల కేంద్రం--రాయలసీమ రైజింగ్' కార్యక్రమాన్ని సమిష్టి భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# నంద్యాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

## ఎకరాకు రూ.50 వేల పంట నష్టపరిహారం ఇవ్వాలి: సీపీఐ(ఎంఎల్) లిబరేషన్



**నందికొట్కూరు, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అరకొర వర్షాలు, వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని, నంద్యాల జిల్లాను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ డిమాండ్ చేసింది. శుక్రవారం జూపాడుబంగ్లాలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారికి రైతుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పత్తి, మొక్కజొన్న, మినుము, సోయాచిక్కుడు, ఉల్లి, మిరప, కంది తదితర పంటలు వర్షాభావంతో ఎండిపోయి రైతులు నష్టపోయారని తెలిపారు. ఎకరాకు రూ.50 వేల పంట నష్టపరిహారంతో పాటు పెట్టుబడి రాయితీ అందించాలని, రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు పశుగ్రాస కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు కేఎస్ కాలువకు నాలుగు నెలలపాటు నిరంతరాయంగా సాగునీరు విడుదల చేయాలని కోరారు. ఎత్తిపోతల పథకాలకు నిధులు విడుదల చేసి చెరువులను నింపాలని, రానున్న పంటలకు శనగ, మినుము, జొన్న, కంది, సోయాచిక్కుడు, పొద్దుతిరుగుడు విత్తనాలను రైతులు, కౌలు రైతులకు వంద శాతం రాయితీపై అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహిళా సంఘం, రైతు సంఘం నాయకులు, మండల కార్యదర్శులు పాల్గొన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరారు.

# కరువు కోరల్లో జూపాడు బంగ్లా మండలం

## మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి : సీపీఎం



**జూపాడుబంగ్లా, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎల్‌నినో ప్రభావంతో జూపాడుబంగ్లా మండలంలో వర్షాభావ పరిస్థితులు నెలకొని పంటలు దెబ్బతిన్నాయని, మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు సీపీఎం బృందం వినతిపత్రం సమర్పించింది. వర్షాభావంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పంట నష్టపరిహారం అందించాలని, రైతుల రుణాలను రద్దు చేయాలని కోరారు. రెండో పంట సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులను ఉచితంగా లేదా రాయితీపై అందించాలని విజ్ఞప్తి చేశారు. నీలిపల్లిపేట, సిద్ధేశ్వరంపేట, తత్తూరు గ్రామాల్లో దళితుల కోసం స్మశానవాటికలకు స్థలాలు కేటాయించాలని, స్వచ్ఛభారత్ కార్మికులకు ఎనిమిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు మూడు సెంట్ల స్థలం కేటాయించి పక్కా ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పారుమంచాల చెక్‌పోస్టు వద్ద ప్రమాదాల నివారణకు యూటర్న్ ఏర్పాటు చేయాలని, దళితపేటలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, తీగలను సరిచేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్, ఆర్డీవోలతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గిత్త జయసూర్య హామీ ఇచ్చినట్లు సీపీఎం నాయకులు తెలిపారు.

# రైతు కూలీ సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

## రైతులు, కూలీల సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించాలి: వై. నరసింహులు




**నందికొట్కూరు, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఈ నెల 28, 29, 30 తేదీల్లో ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్న అఖిలభారత రైతు కూలీ సంఘం జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు వై. నరసింహులు పిలుపునిచ్చారు. నందికొట్కూరులోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం మహాసభల గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కూలీ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మహాసభల్లో భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులు, రైతుల ఇబ్బందులు, వ్యవసాయ కూలీలకు ఉపాధి వంటి సమస్యలపై ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఖమ్మంలో జరిగే జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని రాజేష్, సురేష్, శ్రీనివాసులు కోరారు.

# పాములపాడులో వీఆర్ఏల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు

## పదో రోజు సమ్మె శిబిరాన్ని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు



**పాములపాడు, సెప్టెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు చేపట్టిన సమ్మె పదో రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరాన్ని కాంగ్రెస్ నాయకులు ఎస్. షేక్‌అలీ, ఎంపీ. మద్దిలేటి సందర్శించి మద్దతు తెలిపారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, ఏఐసీసీ సభ్యుడు లక్ష్మినరసింహ యాదవ్, నందికొట్కూరు కాంగ్రెస్ ఇన్‌చార్జి తేనే నాగరాజు ఆదేశాల మేరకు వారు శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్. షేక్‌అలీ మాట్లాడుతూ వీఆర్ఏలకు గత ఎనిమిదేళ్లుగా రూ.10,500 గౌరవ వేతనం మాత్రమే అందుతోందని తెలిపారు. వేతనాన్ని రూ.26 వేలకు పెంచడంతో పాటు డీఏలు మంజూరు చేసి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎంపీ. మద్దిలేటి మాట్లాడుతూ గ్రామస్థాయిలో వీఆర్ఏలు అందిస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించి తగిన న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ, గ్రామీణ సమస్యల పరిష్కారం, ఎన్నికల విధుల్లో వీఆర్ఏల సేవలు కీలకమని పేర్కొన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు, నిరసనలు చేపడతామని తెలిపారు. సమ్మెలో భాగంగా వీఆర్ఏలు పదో రోజు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

Published & Printed by Desha Venkateshwarlu Published at H.no 6-2-591, Srinagar colony, Hyd. Road, Dist- Nalgonda, Telangana - 508001. Printed at SNEHITHA PRINTERS H.no 6-2-591,Srinagar colony, Hyd. Road, Dist- Nalgonda, Telangana - 508001. Editor : Desh Venkateshwarlu, RNI : TELTEL/2023/87644, Phone no- 9553338622